నేటి దినపత్రిక
సూర్య
శుక్రవారం
23 ఫిబ్రవరి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# జాబ్ క్యాలెండర్ ఎక్కడ జగన్‌రెడ్డి

**చంద్రబాబుతోనే యువతకు బంగారు భవిష్యత్తు - జగన్ పాలనలో అన్నీ వ్యవస్థలు నిర్వీర్యం - టిడిపి పాలనతోనే రాష్ట్రానికి మంచి రోజులు**

**యువత ఆలోచించాలి, సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలి - ఓట్ ఫర్ సిబిఎన్ 'యువత మేలుకో'లో దామచర్ల జనార్ధన్ పిలుపు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయి, యువతకు బంగారు భవిష్యత్తు సాధ్యపడుతుందని మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. నగరంలోని విష్ణుప్రియ పంక్షన్ హాల్లో విద్యార్థినీ, విద్యార్థులతో ఓట్ ఫర్ సిబిఎన్ 'యువత మేలుకో' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామచర్ల జనార్ధన్ హాజరై మాట్లాడారు. ఐదేళ్ల జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశం అయ్యిందన్నారు. ప్రధానంగా యువత భవిష్యత్తు అంథకారంగా మారిందన్నారు. ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న జగన్ మాటలుగా నీటి మీద రాతలు మారాయన్నారు. అన్నీ వర్గాల ప్రజలు ఆనందంగా లేరన్నారు. మళ్లీ రాష్ట్రం బాగుపడాలన్నా, ప్రజల

మిగతా 3లో




# గిద్దలూరు బీసీలు ఎటో.. గెలుపు అటు!!

**వైకాపాపై గుర్రుగా ఉన్న బీసీ నాయకులు**

**నామినేటెడ్ పదవుల్లో దశాబ్దాలుగా చిన్న చూపు**

**కలగా మిగిలిన బీసీ భవన్, స్థలం ఏమయ్యిందో?**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలోని నియోజకవర్గాల్లో పెద్దదైన గిద్దలూరు రాజకీయ పార్టీల గెలుపునకు బీసీల ఓట్లే కీలకం కానున్నాయి. గిద్దలూరు నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గాల్లో నియోజకవర్గంలోనే అత్యధిక జనాభా కలిగిన యాదవ సామాజిక వర్గం, ఆ సామాజిక వర్గ సమీకరణాలు అభ్యర్థుల గెలుపోవటములపై తీవ్ర ప్రభావం చూపుతాయి. నియోజకవర్గంలో మరికొన్ని కులాలకు చెందిన వారు బీసీ వర్గానికి చెందిన వారుగా ఉన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో 2.40 లక్షల ఓటర్లలో బీసీ కులాల మొత్తం కలిపి సుమారుగా 1.25 లక్షలకు పైగానే ఉన్నారు. బీసీలలో అధికార రాజకీయాలను ప్రభావితం చేసే విధంగా యాదవ సామాజిక వర్గం



నాయకులే ముందున్నారు. మిగిలిన కులాలు అక్కడక్కడా ప్రభావితం చూపిస్తున్నప్పటికీ వారు గ్రామ, మండల స్థాయికే పరిమితమయ్యారు. గత 20 సంవత్సరాలుగా బీసీలకు రాజ్యాధికారం పేరుతో సభలు, సమావేశాలు జరుపుతూ ప్రభావాన్ని చూపుస్తున్నారు. అధికార రాజకీయాలు, నాయకత్వం, ఆర్థిక స్థోమత, వంటి అంశాలు తీవ్ర ప్రభావం చూపుతున్న నేటి పరిస్థితుల్లో గిద్దలూరులో అధికారాన్ని కైవసం చేసుకోవడంలో వెనకపడ్డారనే భావించాలి.

**నామినేటెడ్ పదవుల్లో చిన్నచూపు**

గిద్దలూరు నియోజకవర్గంలో అధికార రాజకీయాలను అందుకోలేకపోతున్నప్పటికీ నామినేటెడ్ పదవుల్లో సైతం బీసీలు వెనకబడుతున్నారు. ఎన్నికల ముందు బీసీలకు అధిక ప్రాధాన్యం ఇస్తామని హామీలు ఇస్తున్నప్పటికీ అధికారం చేజిక్కించుకున్న తర్వాత వారిని విస్మరిస్తున్నారనే భావన ఉంది. గిద్దలూరు నియోజకవర్గం

మిగతా 3లో

# నేడు సీఎం పర్యటనకు సర్వం సిద్ధం



12 లో...



# అరాచక ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలి

**ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా కుయుక్తులు**

**గెలుపు కోసం అడ్డదారుల్లో అధికార పార్టీ**

**వ్యూహంతో పద్ధతి ప్రకారం పని చేయాలి**

**పర్చూరులో మనకు పోటీనే లేదు**

**తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి**



6 లో...



# తెదేపా, జనసేన కలయిక విజయానికి నాంది: ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

వివరాలు 6లో

## మాతృభాష తల్లి వంటిది: నారాయణ భట్టు



బాపట్ల,మేజర్‌న్యూస్: మాతృభాష తల్లి వంటిది.తల్లిని మరిచి పోతే పుట్టుకకు అర్థం లేదని, భాషా మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ, ఇతర భాషలపై సాధికారత పొందటం చాలా తేలికని బి యస్ నారాయణ భట్టు అన్నారు. ఖాజా పాలెం కె వి ఆర్ , కె వి ఆర్ & యం కే ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మాతృభాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్న సభకు భట్టు ముఖ్య అతిథిగా పాల్గొని భాష సజీవంగా నిలవాలంటే భావితరాలకు వారసత్వంగా అందించడం ద్వారా మాత్రమే సాధ్యమౌతుందని తెలిపారు. బాపట్ల ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖాధికారి డా. సుబ్బారావు తెలుగు భాషా సౌందర్యాన్ని సోదాహరణంగా వివరించారు. సభకు ప్రిన్సిపాల్ బాధ్యులు నారాయణ రెడ్డి అధ్యక్షతన , పోలాశం ఆంజనేయులు నిర్వహణ లో ముఖర్జీ బట్టు , అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. అతిధుల ను కళాశాల ప్రిన్సిపాల్ ఘనంగా సత్కరించారు.

## కౌలు రైతు ఆత్మహత్య



వేమూరు(భట్టిప్రోలు), మేజర్ న్యూస్: వేమూరు మండలం చావలి గ్రామా నికి చందిన కౌలు రైతు గోపాలం శివ దుర్గా ప్రసాదు(36) అప్పుల బాధతో బుధవారం రాత్రి ఆత్మ హత్య చేసుకున్నాడు.గోపాలం శివ దుర్గ ప్రసాదు గత పదేళ్లుగా కౌలు రైతుగా నాలుగు ఎకరాలు వ్యవసాయం చేస్తూ అప్పుల పాలయ్యారు.గత ఏడాది అకాల వర్షాల కారణంగా చేతి కి అంది వచ్చిన పంట పొలాలు మునిగి పోయి తీవ్రంగా నష్టపోయారు.అప్పులు తీర్చే ఆర్థిక స్తోమత లేక బుధవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు.ఈ మేరకు వేమూరు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు వేమూరు పోలీసులు తెలియజేశారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు.

## కొల్లూరు పశు వైద్యశాలలో దేశీయ మేలు జాతి దూడల ప్రదర్శన



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు ప్రభుత్వ పశు వైద్యశాలల్లో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం బాపట్ల జిల్లా సంయుక్తంగా దేశీయ మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా55 దూడలు ప్రదర్శన కు రాగా 33 దూడల యజమానులకు బహుమతులు అందజేశారు.మిగిలిన 23 దూడలకు మందులను పంపిణీ చేశారు. బహుమతులను అందజేసిన వారిలో డిప్యూటీ డైరెక్టర్ గుంటూరు డాక్టర్ బాల శంకర్, డి డి ఎఫ్ ఎ సి పెదరావూరు డాక్టర్ కేతరేశ్వర్, ఏ డి ఏ వి హెచ్ వేమూరు డాక్టర్ కె.వి జనార్దన్ రావు, కొల్లూరు, అనం తవరం, చిలుమురులంక పశు వైద్యాధికారులు బట్టు యశ్వంత్, కె. రాజేంద్రప్రసాద్, శ్రీనివాసరావు, కొల్లూరు జడ్పిటిసి సభ్యులు చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, కొల్లూరు మండలం వైసిపి నాయ కులు కమ్మెల సాంబశివరావు లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, దూడల యజమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సాంకేతిక వనరులను ఉపయోగించుకోవాలి

## కలెక్టర్ రంజిత్ భాష



బాపట్ల, మేజర్‌న్యూస్: సమగ్ర ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై ఈ ఆర్ ఓ లు, జిల్లా నోడల్ అధికారులతో గురువారం స్థానిక కలెక్టర్ చాంబర్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఎన్నికలకు అవసరమైన సామగ్రి సేకరణ, మానవ వనరులు, వాహనాలను సమకూర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల కమిషన్ రూపొందించిన సి-విజిల్ యాప్, ఈఎస్ఎంఎస్ యాప్, సువిధ, సక్ష్యం యాప్, ఎన్ కోర్ మేనేజ్మెంట్, ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ విధానం అమలు తీరుపై అవగాహన చేసుకోవాలన్నారు. వీటిపై తదుపరి స్థాయి అధికారులకు సమగ్ర శిక్షణ ఇవ్వాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల విధివిధానాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉండే పి.ఓ. లకు బిఎస్ఎన్ఎల్ సర్వర్ అనుసంధానంతో సిమ్ కార్డులు ఇవ్వాల్సి ఉందన్నారు. ఎన్నికల సమయంలో క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన ఉండాలని ఆయన ఆదేశంచారు. జిల్లాకు పదిమంది ఎన్నికల పరిశీలకులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి తీవ్ర సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద వీడియో కవరేజ్, వెబ్ కాస్టింగ్ ఏర్పాటుపై వీడియో కెమెరామెన్ లను సమకూర్చు కోవాలన్నారు. సెక్టార్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు సమర్థంగా పనిచేసేలా శిక్షణ ఇవ్వాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే అధికారులంతా అప్రమత్తం కావాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో సమయాన్ని వృధా చేయరాదని అధికారులకు సూచించారు. అధికారులు పక్కా ప్రణాళికతో పని చేసినప్పుడే సజావుగా ఎన్నికలు నిర్వహించవచ్చన్నారు. సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు.సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఈ ఆర్ ఓ లు, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి కాంగ్రెస్ ను చూస్తే పిల్ల కాంగ్రెస్ కు వణుకు: గంటా అంజిబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పి సి సి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి అంటే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి భయం పట్టుకుందని, తల్లి కాంగ్రెస్ ను చూసి పిల్ల కాంగ్రెస్ వణికిపోతుంది అని బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంటా అంజిబాబు అన్నారు. గురువారం బాపట్ల లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతు మెగా డీఎస్సీ ప్రకటించాలనే డిమాండ్ తో చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పిలుపునిచ్చింది ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను, కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు నిర్బంధించటం హేయమైన చర్య అని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రశ్నించినందుకు వైకాపా నాయకులు షర్మిలను టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.అలాంటి బెదిరింపులకు భయపడే వ్యక్తి షర్మిల కాదన్నారు. అయినా ప్రజాస్వామ్య బద్ధంగా తమ నిరసన కార్యక్రమాలు కొన సాగుతూనే ఉంటాయని, చలో సెక్రటేరియట్ నిర్వహించి తీరుద్దామని అన్నారు. దొనేపూడి దేవరాజ్, శంకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బక్కా రోశయ్య, చింతా.బాబురావు, సలగల .సురేష్ బాబు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులకు నిరసనగా ర్యాలీ



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: ఇటీవల కాలంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు నిరసనగా వేమూరు నియోజకవర్గ ఏపీడబ్ల్యుజే ఆధ్వర్యంలో గురువారం వేమూరులో నిరసన ర్యాలీ నిర్వహించారు.వేమూరు మెయిన్ రోడ్ లో నిరసన ర్యాలీ నిర్వహించి,అనంతరం తహసిల్దారుకు,పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రాలు అందించారు. జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని,జర్నలిస్టుల పై దాడులు చేసిన నిందితుల పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వర్ధిల్లాలి విలేకరుల ఐక్యత, విలేకరులపై దాడి చేసిన గుండాలను అరెస్టు చేయాలి అంటూ ర్యాలీలో నినాదాలు చేశారు.కార్యక్రమానికి తెలుగు దేశం,జనసేన,కమ్యూనిస్టు పార్టీల నేతలు మద్దతు ప్రకటించి ర్యాలీలో పాల్గొన్నారు.నిరసన ర్యాలీని ఉద్దేశించి వేమూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ్ బాబు,టిడిపి నేత,మాజీ ఎంపీపీ మైనేని మురళీకృష్ణ,షేక్ అనీఫ్,జనసేన పార్టీ నేతలు ఊసా రాజేష్, సోమరౌతు అనురాధ,సిఐటియు నాయకులు అగస్టీన్,ఏపీడబ్ల్యూజే నాయకులు సుబ్బు,మేడూరు శ్రీనివాస మూర్తి,పి రవిబాబు, అరుణ్ కుమార్,కుంచె వెంకటేశ్వరరావు,దాసరికిరణ్ బాబు, రాజు,మణికుమార్, సోమయ్య,ఐ న్యూస్ కిరణ్, వంశి, సంఘం లాలా లజపతిరాయ్, సురేష్,నాగసోము, వేమూ రు, కొల్లూరు,భట్టిప్రోలు మండలాల విలేకరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఉయ్యాలవాడ వర్ధంతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బ్రిటిషు దుష్టపాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ సి.హెచ్. వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కర్నూలు జిల్లాలోని రూపనగుడి గ్రామములో జన్మించి, ఉయ్యాలవాడలో పెరిగి పెద్దవాడయ్యాడని జానపద వీరగాథల వలన తెలుస్తుంది. ఇతను కడప, కర్నూలు, అనంతపురం, బళ్లారి జిల్లాలలో 66 గ్రామాలకు అధిపతి. రూపనగుడి, ఉయ్యాలవాడ, ఉప్పులూరు, గుళ్లదుర్తి, కొత్తకోట మొదలైన గ్రామాలలో ఇతను నిర్మించిన కోటలు, నగరులు ఈనాటికి ఉన్నాయన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, రేనాటి సూర్యుడుగా కొలవబడే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితం ఆధారంగా సైరా నరసింహారెడ్డి సినిమా నిర్మించబడింది. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పాత్రలో చిరంజీవి నటించారు అన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ విమల బీర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ఎల్ ఏడుకొండలు ప్రొఫెసర్, డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు అసిస్టెంట్ ప్రొఫెసర్, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ వై ఫణీంద్ర కుమార్, తదితర బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అంజుమాన్ ఏ ఇస్లామీయా నూతన కమిటి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం స్థానిక పాత బస్టాండ్ వద్దగల అంజుమన్ మసీదు అవరణలో ఎన్నికల అధికారి రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వేలుగోలు సత్యనారయణ, రిటైర్డ్ తహసిల్దార్ తిరుమలశెట్టి వలయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ అబ్దుల్ రహీమ్ జానీ,వైస్ ప్రెసిడెంట్ షేక్ బాజీ వలి, సెక్రెటరీ అబ్దుల్ కరీం వైస్ ప్రెసిడెంట్ షేక్ మహమ్మద్ రఫీ ట్రెజరర్ షేక్ మీరా సాహెబ్ కార్యవర్గ సభ్యులు అబ్దుల్ సత్తార్, షేక్ మౌలాలి, జనాబ్ ఆదం, జనాబ్ ఖాసిం,జనాబ్ ఖాదర్ భాషా, జనాభా అబ్దుల్ మజీద్. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని సంస్థ అభివృద్ధికి పాటు పడతానని ప్రతిజ్ఞ చేశారు.

## పశువర్ధక శాఖలో క్లస్టర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీ ఫెడరేషన్ బాపట్ల జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం స్థానిక ఎన్జీవో హోమ్ నందు జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏపీ ఎన్జీవిఎఫ్ చైర్మన్ బి. సేవ నాయక్ పాల్గొని ఆయన మాట్లాడుతూ పశు వర్ధక శాఖలో నూతనంగా తీసుకువచ్చిన క్లస్టర్ విధానాన్ని నిరసిస్తూ తీర్మానాన్ని తీసుకొనుట జరిగింది. ఈ విధానం వల్ల డిపార్ట్మెంట్లో ఉన్న 2000 మంది పారా వెటర్నరీ సిబ్బంది ని చాలా ఇబ్బం దులు పెట్టటం జరుగుతుందని నిం˘సన తెలియజేశారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్. విజయ సారథ, ఉమ్మడి గుంటూరు జిల్లా చైర్మన్ ఏ. రాజమో హన్, రంజిత, రాజేష్, బి పి ఆర్ వరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరిక



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ,మండలం నుండి జనసేన పార్టీలోకి భారీ చేరికలు హర్షం వ్యక్తం చేసిన నామన వెంకట శివన్నారాయణఈ సందర్భంగా నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ. బాపట్ల మం డలం వెదుళ్ళపల్లి గ్రామం నుండి పట్టణంలోని 30, 31,1వ వార్డులలో ముస్లిం మైనార్టీ 50 కుటుంబాల జనసేన పార్టీలో చేరటం ఎంతో సంతోషదాయకంగా ఉందని జనసేన పార్టీ మరింత బలోపేతమై ముందుకెళ్తుందని ఆయన అన్నారు, నూతన ప్రమాణ స్వీకారం చేసిన అంజుమన్ ఏ ఇస్లామియా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ అధికారిక ప్రతినిధి ఇమ్మడిశెట్టి మురళి కృష్ణ, షేక్ కరిముల్లా మరియు తదితర జనసైనికులు పాల్గొన్నారు.





# జాబ్ క్యాలెండర్ ఎక్కడ జగన్‌రెడ్డి

**మొదటి పేజీ తరువాయి** సంక్షేమం రావాలని, యువతకు బంగారు భవిష్యత్తు రావాలన్నా తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని యువతకు సూచించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేసి గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీహర్షిణీ విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, దామచర్ల అనీషా, కామేపల్లి శ్రీనివాసరావు, ఆర్ల వెంకటరత్నం నార్ల నరసమ్మ, ముత్తన్న శ్రీనివాస రావు, టి.రవితేజ, గోపు వీరాంజనేయులు, రావుల పద్మజ, బీరం అరుణారెడ్డి, షేక్ అజిమున్నీసా, మండపాటి ప్రశాంతి పాల్గొన్నారు.





# గిద్దలూరు బీసీలు ఎటో.. గెలుపు అటు!!

**మొదటి పేజీ తరువాయి** ఏర్పడిన నాటి నుంచి నేటి వరకూ మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి బీసీలకూ అందని ద్రాక్షగా మిగిలిపోయింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో బీసీలకు అత్యధికంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. గిద్దలూరులో ఒక గౌడ కార్పొరేషనుకు తప్ప మిగతా కార్పొరేషన్లలో డైరెక్టర్ల పదవులు కూడా దక్కలేదు. దీంతో పలు సందర్భాల్లో బీసీ ఐక్యవేదిక సమావేశాలలో రాష్ట్ర స్థాయిలో బీసీలకూ పదవులలో సముచిత స్థానం కలిపిస్తున్నా గిద్దలూరులో బీసీలను చిన్న చూపు చూస్తున్నారంటూ గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబుపై పలు సందర్భాల్లో విమర్శలు చేశారు.

## కలగా మిగిలిన బీసీ భవన్

గిద్దలూరు నియోజకవర్గంలో దశాబ్ద కాలంగా బీసీ భవన్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అది కలగానే మిగిలింది. 2018లో అప్పటి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గిద్దలూరు పట్టణంలో బీసీ భవన్‌కు రాజానగర్‌లో స్థలం కేటాయించారు. బీసీ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈలోగా ఎన్నికల రావడంతో నిర్మాణ ప్రక్రియ ఆగిపోయింది. 2019లో ఎమ్మెల్యేగా ఎన్నికైన అన్నా రాంబాబు బీసీ భవన్‌కు మరోచోట ప్రధాన రహదారి ప్రక్కన స్థలం కేటాయిస్తానంటూ గతంలో కేటాయించిన బీసీ భవన్ స్థలంలో పక్కా గృహాలకు పట్టాలిచ్చారు. తదనంతర పరిణామాలు బీసీ భవన్‌కు నిర్మాణం సంగతి దేవుడెరుగు, స్థలమూ లేకుండాపోయింది. దీనిపై పలు సందర్భాల్లో ఎమ్మెల్యే అన్నా రాంబాబు తీవ్ర విమర్శలకు గురయ్యారు. గిద్దలూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి బీసీ వర్గాలకు చెందిన కటారు రాజా అరుణ్‌కుమార్ యాదవ్‌కు ఛైర్మన్ పదవి ఇస్తామని చెప్పి కాలయాపన చేయడంతో బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. పదవులలో ఉన్న బీసీ నాయకులకు సరైన గుర్తింపు లేదనీ పలు సందర్భాల్లో గిద్దలూరు మునిషిపల్ ఛైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కంచర్ల కోటయ్య, గిద్దలూరు మండల వై.సి.పి వైస్ కన్వీనర్ చంద్రశేఖర్ యాదవ్, వీరితోపాటు బిసి నాయకులూ కూడా పలు వేదికలలో పలు సందర్భాల్లో స్థానిక నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే కొంతమంది బీసీ నాయకులూ తెదేపా తీర్థం పుచ్చుకోవడం జరిగింది. పార్టీలో ప్రస్తుతం ఉన్న బీసీ నాయకులను నిలుపుకుంటారో లేదో చూడాలి. దీంతో నియోజకవర్గంలో బీసీ సంఘాలు వైఎస్సార్‌సీపీపై ద్వేషంతో ఉన్నారనే భావించాలి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గిద్దలూరు నియోజకవర్గంలో గెలుపు, ఓటములను తీవ్ర ప్రభావం చూపనున్నాయి. బీసీలను ప్రస్తుత సమన్వయకర్త కందుర్రు నాగార్జునరెడ్డి ఎలా ప్రసన్నం చేసుకుంటారో వేచి చూడాల్సిందే.

# విజయానికి సహకరించాలని హనుమారెడ్డిని కోరిన అన్నా రాంబాబు

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్, గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు గురువారం సాయంత్రం వి హెచ్ ఆర్ విద్యాసంస్థల అధినేత వెన్నా హనుమారెడ్డి ని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం నియోజక అభ్యర్థిగా నన్ను నియమించచనందున గెలుపునకు, విజయానికి సహకరిచమని కోరారు. హనుమారెడ్డి తప్పనిసరిగా విజయానికి సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా శాసన సభ్యుల వెంట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షంషీర్ అలీ బేగ్ పాల్గొన్నారు.



# కాకరలో ఏముంది?



కొవ్వు - 0.17 గ్రాములు,
పీచు- 2.80 గ్రాములు,
నియాసిన్ - 0.400 మి.గ్రాములు,
క్యాల్షియం - 10. మి.గ్రాములు,
సోడియం - 5 మి. గ్రాములు,
పొటాషియం -296 మి.గ్రా వున్నాయి.

కాకరలో కెలోరీలు తక్కువ. ఇందులో 80 శాతం నుంచి 90 శాతం వరకు తేమ ఉంటుంది. బి1, బి2, బి3, బి5, బి6, సి విటమిన్లతో పాటు పొటాషియం, మేగ్నీషియం, సోడియం, ఫాస్పరస్ వంటి ధాతువులు వున్నాయి. ఆకుకూరల్లో ఉన్న క్యాల్షియం కంటే కాకరలో రెండింతలు అధికంగా క్యాల్షియం ఉంటుంది. ఇకపోతే కాకర పేగు సంబంధిత వ్యాధులను దూరం చేస్తుంది. డయాబెటిస్ వ్యాధిగ్రస్థులకు ఇది దివ్యౌషధంగా పని చేస్తుంది. నెలసరిని క్రమం చేయడంతో పాటు బరువు నియంత్రిస్తుంది. బ్రెస్ట్ క్యాన్సర్‌తో పాటు శరీరంలో క్యాన్సర్ కణాలను దరిచేర నీయకుండా చేస్తుంది. అయితే కాకరను అతిగా తినకూడదని ఆయుర్వేద నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాకరను నెలకు మూడుసార్లో వారానికి ఒకసారో మాత్రమే తీసుకోవాలి. గర్భిణీలు, పిల్లలకు పాలుపట్టే మహిళలు కాకరను మితంగానే తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# దిగువమెట్ట అడవి పుత్రులకు జీవనోపాధి చూపాలి:బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎన్నో సం.రాలుగా పరిష్కారం కాని అడవి పుత్రుల జీవనోపాధికి శాశ్వత పరిష్కారం కోసం దిగువ మెట్ట డిఆర్‌ఓ వంశీకృష్ణను గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు ఫారెస్ట్ ఆఫీస్ నందు కలిసి వారికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, గిద్దలూరు పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు రమణ పాల్గొన్నారు.

# ఇండ్ల పట్టా రిజిస్ట్రేషన్ పారదర్శకంగా నిర్వహించాలి

– మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి –



కనిగిరి, మేజర్‌న్యూస్: ఇండ్ల పట్టా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎటువంటి లోటు పాట్లకు తావు లేకుండా సక్రమంగా చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పులిశాంతి అన్నారు. కనిగిరి మున్సిపాలిటీ 11వ వార్డు సచివాలయం పరిధిలో ఇళ్ల పట్టా రిజిస్ట్రేషన్ ప్రక్రియ కు సంబంధించి సచివాలయంకు రాలేని పరిస్థితిలో ఉన్న లబ్దిదారు పైడిమర్రి లక్ష్మి దేవి ఇంటికి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి సచివాలయం సిబ్బందిని వెంట పెట్టుకొని వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారు.ఈ కార్యక్రమం చేపట్టిన పులి శాంతిని పలువురు వార్డు ప్రజలు అభినందించారు. లబ్దిదారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ లక్ష్మి, వెల్ఫేర్ సెక్రటరీ అశోక్, వీఆర్వో నిర్మల, వాలంటీర్ పద్మ పాల్గొన్నారు.

# నిజాయితీకి నిలువుటద్దం 'చెంచయ్య'



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: నీతి నిజాయితీలకు నిలువుటద్దం కామ్రేడ్ తవనం చెంచయ్య అని సిపిఎం సీనియర్ నాయకులు కోదాటి. కోటేశ్వరరావు అన్నారు. మాజీ ఎమ్మెల్యే తవనం చెంచయ్య11 వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సుందరయ్యభవనంలో చెంచయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తన జీవితాంతం పేదల పక్షాన నిలిచి వారి అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడన్నారు. రెండు దఫాలు ఎమ్మెల్యేగా గెలిచి అతి నిరాడంబరంగా జీవించిన మహోన్నత వ్యక్తి చెంచయ్యని ఆయన కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, ముద్రగడ సుబ్రహ్మణ్యం, తేళ్ల ప్రభుదాసు, గుంజి ఆంజనేయులు పాల్గొన్నారు.

# యం.పి.పి పదవికి పోరెడ్డి అరుణ రాజీనామా



మార్కాపురం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అధ్యక్షురాలు పోరెడ్డి అరుణ గురువారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రంలో నా అనారోగ్య రీత్యా ఎంపీపీ పదవికి రాజీనామా చేయటం జరిగిందని, రాజీనామా పత్రం జెడ్పి సిఈఓ అందించడం జరిగిందని ఆమె తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేసిన నరేంద్ర వర్మ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పంచాయతీలోని ఎం వి రాజుపాలెంకు చెందిన కోమట్ల అర్జునరెడ్డికి చెందిన 3 ఎకరాల గడ్డివామి అగ్నిప్రమాదం సంభవించి ఇటీవల దగ్ధమైంది. పార్టీ నాయకులు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ 10 వేలు రూపాయిలను వేణుగోపాల్ రెడ్డి ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో పి.చంద్రశేఖర్ రెడ్డి, బైరాగి శ్రీనివాస రెడ్డి,పిట్టు కాసులరెడ్డి, అట్ల కేశవరెడ్డి ,పిట్టు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మట్టిఖర్చులకు నగదు అందజేసిన బాలకృష్ణమూర్తి



కర్లపాలెం,మేజర్‌న్యూస్:కర్లపాలెం మండలం పేరలి గ్రామ మల్లెలవారి పాలెంకు చెందిన మల్లెల రూఫాస్ పాల్ మరణించారు .శాసనసభ్యులు కోన రఘుపతి ఆదేశాలతో డాక్టర్ బాలకృష్ణ మూర్తి గారి సహాయ సహకారంతో పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ ,మండల ఉపాధ్యక్షులు కాగిత బుల్లియ్య ,మాజీ ఎంపీటీసీ గొర్రె ముచ్చు మీరయ్య కోఆర్డినేటర్ పేరలి శ్రీనివాసరావు చేతుల మీదగా మట్టి ఖర్చులు నిమిత్తం 5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గేరా ఏసుబాబు మద్దిబోయిన శివరావు మల్లెల పౌలు కాటూరి ప్రసాద్ బొలగాని వెంకటేశ్వర్లు,నాదెళ్ల బాబురావు కర్రి ముక్కంటి సలగల దావీదు దేవరంపాటి పెద్దోడు, షేక్ సుభాని ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేయి చేయి కలుపు చేజారదు గెలుపు

**- వేగేశన నరేంద్ర వర్మ**



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంయుక్తంగా ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట, జనసేన టిడిపి జనబాట కార్యక్రమం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో మర్రుప్రోలుపాలెం 2వ రోజు గ్రామములో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో ను మహిళామణులకు వివరించారు.అనంతరం తన గురించి వివరించే పుస్తకం మరియు చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. నరేంద్ర వర్మ మాట్లాడుతూ చేయి చేయి కలపి జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు.వైసిపి అరాచక పాలను సాగనంపి జనసేన, టిడిపి సంక్షేమ పాలనను స్వాగతించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, అభిమానులు పాల్గొన్నారు.

# కల్లబొల్లి మాటలతో కాలయాపనేందుకు.?

- పార్లమెంట్ పరిధిలో మూడు ఎమ్మెల్యే సీట్లపై స్పష్టమైన ప్రకటన చేయాలి
- బీసీల్లోని బలహీన కులాలకు రక్షణ చట్టాలను రూపొందించాలి.
- బీసీల అభ్యున్నతికి నిధుల కల్పనపై స్పష్టత ఇవ్వాలి
- సరైన ప్రణాళిక లేకుంటే గుణపాఠం చెబుతాం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కల్లబొల్లి మాటలతో బీసీలను ఇకపై మోసం చేయలేరని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగన్నల శ్రీను పేర్కొన్నారు.బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం భట్టిప్రోలు మండలంలో ఐలవరంలోని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు నివాస గృహంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి పార్లమెంటు నియోజక వర్గ పరిధిలోని మూడు అసెంబ్లీ సీట్లు బీసీ అభ్యర్థులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.బీసీల రక్షణ చట్టాల కల్పనపై పూర్తి సమగ్రత వివరణ ఇవ్వాలని కోరారు. ఆధిపత్య కులాల పాలక పార్టీల నిర్వహణలో బీసీలను ఓటు బ్యాంకు గానే గుర్తిస్తే సరైన గుణపాఠం చెబుతామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు రాష్ట్రంలోని అన్ని కుల సంఘాల ముఖ్య నేతలను ఏకతాటి పై తీసుకువచ్చి ఒక



పటిష్టమైన సంఘ నిర్మాణం చేపడుతున్నారని వివరిం చారు.ఆయన నాయకత్వంలో బీసీ సంక్షేమ సంఘం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలమైన కమిటీ నిర్వహణతో పనిచేస్తున్నదని పేర్కొ న్నారు.రానున్న రోజుల్లో బీసీ సంక్షేమ సంఘం ఓ పార్టీగా ఆవిర్భవించేలా ప్రణాళికను కేశన శంకరరావు రూపొం దిస్తున్నార న్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఫెడరేషన్లు ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వం కార్పొరేషన్ల పేరిట కేవలం పేర్లు మార్పులు మాత్రమే చేసిందన్నారు.56 కార్పొరేషన్ లను ఏర్పాటు చేసి ప్రయోజనం లేకుండా, చతికిల పాటు వ్యవస్థను రూపొందించిం దన్నారు.కార్పొరేషన్ ఏర్పాటుతో సరిపెట్టుకోటం తప్ప, బీసీల అభ్యున్నతకు ఏ కార్యక్రమాలను నిర్వహించారన్నారు. బీసీల అభ్యున్నతే కోసం ఆయా కార్పొరేషన్ ద్వారా ఆయా కులాల అభ్యున్నతికి ఎంత నిధులు కేటాయించారని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి కలబొల్లి కార్యకలాపాలతో బీసీలను మోసం చేయాలని చూస్తే తప్పక బుద్ధి చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గ పరిధిలో బీసీ గర్జనను త్వరలో నిర్వహించనున్నామని ప్రకటిం చారు.నియోజకవర్గం లోని ఐదు మండ లాలలో ఉన్న వేలాదిమంది బీసీలతో ఈ కార్యక్రమాన్ని చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో నియో జకవర్గ అధ్యక్షుడు రాయ న ప్రసాదు, జిల్లా కార్యదర్శి ఈడే శ్రీనివాసరావు, నేతలు కూరపాటి రఘురామయ్య పాల్గొన్నారు.

## టీడీపీ గెలుపు కోసం అందరూ కలిసి పని చేయాలి: ఎమ్మెల్యే అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: టిడిపి కార్యకర్తలు, నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి ఈ రాష్ట్రం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరిమికొట్టాలి అని రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని గూడవల్లి గ్రామంలో టిడిపి నాయకులు ఆలపాటి మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 54 రోజుల్లో ఎన్నికల కురుక్షేత్రం మొదలవుతుంది. ఈ ఎన్నికలలో వైసీపీని ఇంటికి తరిమికొట్టేందుకు టిడిపి కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి, రేపల్లె నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మత్తి భాస్కరరావు, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రెటరీ తాత ఏడుకొండలు, కేసన రామకృష్ణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు వీరంకి వెంకట శివ, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు దూళ్ల సురేష్, మాజీ సర్పంచ్ ఆలపాటి వెంకటలక్ష్మి, వీరంకి సాంబశివరావు, పాగోలు కోటేశ్వరరావు, షేక్ బాజీ, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కోసం వస్తున్న సినిమాలను బహిష్కరించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జగన్ కోసం,రాష్ట్ర ప్రజలను మోసగించేందుకు వస్తున్న వ్యూహం, శపథం సినిమా లను బహిష్కరణ చేయాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కులాల మధ్య చిచ్చు కోసం జగన్ డైరక్షన్ లో రామ్ గోపాల్ వర్మ యాక్షన్ లో వస్తున్న వ్యూహం,శపథం సినిమా లను బహిష్కరించి,ఆంధ్రప్రదేశ్ ను కాపాడు కుందామని కాపు ఉద్యమ నేత రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గతంలో జగన్ కోసమే యాత్ర పేరుతో సినిమా తీసిన మహేందర్ రెడ్డి కి రూ20 కోట్ల విలువ గలిగిన ప్రభుత్వ స్థలాన్ని బహుమతి గా జగన్ ఇచ్చారు.అని గుర్తు చేశారు. వ్యూహం, శపథం సినిమా ల బాధ్యులు దాసరి కిరణ్, రామ్ గోపాల్ వర్మ లు జగన్ కోసం రాష్ట్ర ద్రోహులు గా మారడం సిగ్గుచేటన్నారు. దొంగలు,ద్రోహులు సినిమాల పట్ల రాష్ట్రంలో ఉన్న 225 కులాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీనివాసరావు సూచించారు. రాష్ట్రంలోని దొంగల ముఠాను తరిమి, ప్రశాంతంగా ఉండటానికి సిద్ధంగా ఉండాలి. కుల,మత,ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా జగన్ చేసే కుట్రల ను అడ్డుకుందామని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో కోటి జిమ్మిక్కులు చేసినా,జగన్ గెలుపు అసాధ్యమ ని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## తెలుగుదేశం జనసేన కు వస్తున్న ఆదరణ చూసి వణుకు మొదలైంది



రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో తెలుగుదేశం జనసేన పార్టీలకు వస్తున్న ఆదరణ ను చూసి అధికార పార్టీకి వణుకు మొదలైందని రేపల్లె మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు ఎద్దేవా చేశారు గురువారం మండల పరిధిలోని గుడి కాయలంక గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి ఆరు పథకాల గురించి ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గం లో రానున్న ఎన్నికలలో అనగాని సత్యప్రసాద్ హ్యాట్రిక్ సాధించడం ఇప్పటికే నిరూపితమైందన్నారు జగన్ రెడ్డి ఏ గ్రామంలో కూడా అభివృద్ధి చేయకుండా తూతూ మంత్రంగా పరిపాలన కొనసాగిస్తూ సిద్ధం సభలను బట్టి మరోసారి ప్రజలను మోసం చేయడానికి సిద్ధం పడుతున్నారని ఆరోపించారు ఈసారి ఎన్నికలలో జగన్ రెడ్డి ఎన్ని మోసపు మాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితి లేరని ఎద్దేవా చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో కొందరి యువకలను పార్ట్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి తాత ఏడుకొండలు, అనగాని శివప్రసాద్, యరగళ్ల ధర్మతేజ,యరగళ్ల వీరయ్య, డాక్టర్ పూర్ణానంద్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి విద్యుత్ ఏర్పాట్లు పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు మార్చినెల మొదటివారంలో నిర్వహించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కోవిలంపాడు గ్రామ పంచాయితీ పరిధిలో భక్తులకు ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని స్థానిక సర్పంచ్ షేక్ ఖాదరబీ బుజ్జి విద్యుత్ ఎఇ రామ్మోహనరెడ్డికి తెలిపారు. గురువారం దేవస్థానం ఆవరణ పరిసరాలను దేవస్థానం సిబ్బంది, విద్యుత్ అధికారులు, సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఇ మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానానికి అవసరమైన విద్యుత్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్ బుజ్జి మాట్లాడుతూ దేవస్థానం పరిసరాల్లో అందుబాటులో అదనపు ట్రాన్సుఫార్మర్ ఉంచాలని అదేవిధంగా గ్రామంలో దెబ్బతిన్న సుమారు 20స్తంభాలను మార్చాలని విద్యుత్ ఇబ్బందులు లేకుండా సిబ్బందిని అందుబాటులో ఉంచి మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలని విద్యుత్ ఎఇని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఖాదరబీబుజ్జి, విద్యుత్ అధికారులు రామ్మోహనరెడ్డి, కరుణాకర్, దేవస్థానం సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్లకు కోన చేతుల మీదగా పురస్కారాలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం స్థానిక అగ్రికల్చరల్ కాలేజీ ఆడిటోరియంలో గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్లు వారు చేసిన సేవ ను గుర్తించి ప్రతి సంవత్సరం సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అనే మూడు విభాగాల్లో గ్రామ/వార్డు వాలంటీర్లకు ప్రతిభ కనబరిచిన వారికి నగదు పురస్కారాలను అందించారు కోన రఘుపతి.సేవా రత్న నగదు పురస్కారం రూ.45,000కు, సేవారత్న రూ.30,000కు, సేవా మిత్రను రూ.15,000 చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయ కులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వల పాడు పంచాయతీలోని లింగారెడ్డి కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె మౌలాలి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె మౌలాలి మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గొప్ప పట్టుదల, క్రమ శిక్షణ, ధైర్యశాలి అన్నారు. ఈయన బ్రిటిష్ వారి విధానాలను వ్యతిరేకిస్తూ అనేక ఉద్యమాలు చేపట్టిన మహనీయుడన్నారు. బ్రిటిష్ వారి నిరంకుశ పోకడలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ వారితో పోరాడిన మహా ధైర్యశాలి అన్నారు. బ్రిటిష్ వారు భారతీయులను అనేక విధాలుగా అణచివేతకు గురిచేశారన్నారు. అలాంటి సమయంలో వారిని ధైర్యంగా ఎదుర్కొని, ప్రాణ త్యాగాన్ని సహితం లెక్కచేయని వ్యక్తి అని విద్యార్థులకు వివరించారు. నాటి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విధివిధానాలే ప్రస్తుత యువతకు స్ఫూర్తి దాతగా మిగిలాడన్నారు విద్యార్థి దశ నుండే అలాంటి మహానుభావుల చరిత్రలు తెలుసుకుని దేశ భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ షేక్షావలి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపి జిల్లా కార్యవర్గ సభ్యుడు పందిటి పార్టీ సభ్యత్వానికి రాజీనామా



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలం లోని డిజిపేట పంచాయితీ పరిధిలోని బోడావులదిన్నె గ్రామా నికి చెందిన వైసీపి జిల్లాకార్యవర్గ సభ్యుడు, మండల వైసీపి సీనియర్ నాయకులు పందిటి వెంగళరావు కార్యవర్గ సభ్యత్వానికి వైసీపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. గురువారం ఒకప్రకటనలో వెంగళరావు మాట్లాడుతూ 2014వ సంవత్సరం నుండి వైసీపి జిల్లాకార్యవర్గ సభ్యుడుగా పనిచేస్తున్న తాను ప్రస్తుతం వ్యక్తిగత కారణాలవల్ల వైసీపి జిల్లాకార్యవర్గ సభ్యుడుగా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని తన రాజీనామా లేఖను జిల్లాఅధ్యక్షుడు జంకె వెంకటరెడ్డికి అందజేయనున్నట్లు పందిటి వెంగళరావు తెలిపారు. మండలంలో అత్యంత సీనియర్ నాయకుడు, బడుగు బలహీనవర్గాలకు చెందిన పందిటి వెంగళరావు వైసీపికి రాజీనామా చేయడంపట్ల పలువురు నాయకులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు.

## ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తున్న వాలంటీర్లు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలిగండ్ల మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మి వాలంటీర్లకు సేవ, వజ్ర, సేవ రత్న, సేవా మిత్ర అవార్డులను అందజేసి వాలంటీర్లను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని తక్కువ గౌరవ వేతనంతో ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా కష్టపడి పని చేస్తున్నారని ఆమె అన్నారు. రాబోయే రోజుల్లో కష్టపడి పనిచేసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే గౌరవ వేతనం పెంచడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క వాలంటీరు కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామన తిరుపతి రెడ్డి, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు వై.నాగూర్ యాదవ్, కుప్పన బోయిన వెంకట్రామయ్య, ఎలికా నారాయణ, గంజి రవీంద్ర రెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, మండల పరిషత్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టీడీపీలో చేరిన కాపు నాయకులు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలో అధికార పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి ఆధ్వర్యంలో మండలంలోని తుమ్మల పాలెం పంచాయతీ పులిగడ్డ వారి పాలెం గ్రామానికి చెందిన వాలంటీర్ సురేష్, వైసిపి వార్డు నెంబర్ భర్త దాసరి కోటయ్య, మలబంటి రామారావు, దాసరి పిచ్చయ్య, దాసరి సుబ్బయ్య తో పాటు 20 కుటుంబాలు, అలాగే ఆరంబాక పంచాయతీకి చెందిన రావూరు గోపి, రావూరి రాంప్రసాద్, రావూరి శ్రీనివాసరావు, తోటకూర శ్రీనివాసరావు, తాడికొండ చలమయ్య, ఉప్పు గోపి, ఉప్పు సుబ్బారావు, గులాకారం వెంకటేశ్వరరావు, రత్తయ్య, రావూరి నాగరాజు, రావూరి నాగమల్లేశ్వరరావులు కాపు సామాజిక వర్గానికి చెందిన వారు 30 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరందరికీ గురువారం రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ వారందరికీ కండవ కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని మాట్లాడుతూ టిడిపి వస్తేనే మా భవి ష్యత్ బాగుంటుంది అని నమ్మి టిడిపిలో చేరుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాత ఏడుకొండలు, కేసన రామకృష్ణ, దాసరి శ్రీనివాసరావు, నాగుల నరేంద్ర, జనసేన పార్టీ నాయకులు మత్తి భాస్కరరావు, దూళ్ల సురేష్, రావూరి అప్పయ్య, పోటీ మేరక శీను, రావూరి వెంకటేశ్వరరావు, పూల కోటేశ్వరరావు, పి శ్రీనివాస్ రెడ్డి, అక్కల రామ సుబ్బారెడ్డి, అనగాని ఆంజనేయులు, రామకృష్ణ, తాత సీతయ్య, ఈ ఊరి కృష్ణారావు, సొంటి కోటయ్య, ఏనుగుల కోటేశ్వర రావు, గాదే సాంబశివరావు, దాసరి రమ ణ మాస్టర్, ఈ ఊరి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# సిద్ధం చేస్తున్న "శ్రీశైల మల్లన్న తలపాగ"



వేటపాలెం, మేజర్‌న్యూస్: మార్చి నెల 8వ తేదీన జరుగనున్న మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఆలయ గోపురమునకు నందులకు కలిపి లింగోద్భవ సమయంలో పృథ్వీ వెంకటేశ్వర్లు కుమారుడు వెంకటసుబ్బారావు అలంకరించే వస్త్రము తయారు చేయడం జరుగుతుంది. వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ కొత్త నగర్ గ్రామస్తులు పురోహితులు సాధు శ్రీనివాసరావు ఈ కార్యక్రమం గుండ్లపల్లి వారి ఆర్థిక సహాయ సహకారాలతో జరుగుచున్నదని తెలిపారు. బాపట్ల జిల్లా దేవాంగా సంక్షేమ సంఘం, రామన్నపేట గ్రామ సేనాధిపతులు బుసం శ్రీనివాసరావు సౌజన్యంతో ఈ కార్యక్రమం సంబంధించి స్వామీ వారి తలపాగా ఊరేగింపు మార్చి 6 తారీఖున అత్యంత వైభవముగా జరుగునని, యావన్మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ప్రార్థిస్తున్నానని ఈ సందర్భంగా అన్నారు. గురువారం జరిగిన కార్యక్రమంలో బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అసోసియేషన్ ప్రెసిడెంట్ బండ్ల బాబు, ప్రధాన కార్యదర్శి యారాసు అరుణ్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ బూసం శ్రీనివాసరావు, గౌరవ పురోహితులు, అర్చకులు దంతం హనుమంత రావు, పృధ్వి వెంకట సుబ్బారావు, సాధు శ్రీనివాసరావు, రాఘవ, పింజల షణ్ముఖం, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పట్టుదలతో శ్రమిస్తే విజయం సొంతం



పామూరు, మేజర్‌న్యూస్: లక్ష్యం ఎంచుకొని నిరంతరం పట్టుదలతో శ్రమిస్తే తప్పకుండా విజయం సొంతం అవుతుందని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ మారెడ్డి అంజిరెడ్డి అన్నారు. పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో అక్షర జూనియర్ కళాశాల 15వ వార్షికోత్సవ వేడుకలు గురువారం కళాశాల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అక్షర కళాశాలలో మండల, జిల్లా, రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించిన అక్షర కళాశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంజిరెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు.ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా పట్టణంలో అక్షర జూనియర్ కళాశాల విద్యా బోధన విద్యార్థులకు అందుతుందని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అక్షర కళాశాల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు, కదిరి సత్యప్రసాద్, జయ కుమార్, రఫీ, రామబ్రహ్మం, జాజం శ్రీను, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తూర్పు వీధిలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ దేవస్థానంలో గురువారం సీతారామస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సయ్యద్ అమీర్ బాబు, డివి మనోహర్, యిర్రి కోటిరెడ్డి, గుత్తి మహేష్, మండ్ల రమణయ్య, పోక వినోద్, మండ్ల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటీర్లు బాధ్యతగా పని చేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామ వాలంటీర్లు బాధ్యతగా పని చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని యంపిపి దంతులూరి ప్రకాశం, జడ్పీటిసి మడతల కస్తూరిరెడ్డి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ వలంటీర్లకు వందనం కార్యక్రమం ఎంపిపి దంతులూరి ప్రకాశం అధ్యక్షతన జరిగింది. ఒకరికి సేవ వజ్ర క్రింద రూ.45 వేలు, సేవారత్న క్రింద 5 మందికి ఒక్కొక్కరికి రూ.30వేలు, సేవా మిత్ర క్రింద 215 మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు వంతున మెడల్, ప్రశంసా పత్రాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.మహేష్, మాజీ ఎంపిటిసి వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు

**- మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్**



కనిగిరి, మేజర్‌న్యూస్: రానున్న వేసవిలో కనిగిరి పట్టణ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. గురువారం కనిగిరి పట్టణంలోని 11వ వార్డులో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి తల్లెత్తకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలుతీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని ప్రజలు తమ అవసరాలు నిమిత్తం నీటిని కొనుగోలు చేయకుండా నీటి సరఫరాకు శాశ్విత పరిష్కారం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వర రావు, వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫ్ ఉద్దీన్, మన్సూర్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు అవార్డులు అందజేసిన హనిమిరెడ్డి



బల్లికురవ, మేజర్‌న్యూస్: వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివని అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బల్లికురవ ఎంపిడిఓ కార్యాలయంలో పానెం చిన్న హనిమిరెడ్డి,ఎంపిపి బడుగు శ్రీలక్ష్మి, ఎంపిడిఓ హనిమిరెడ్డి, బల్లికురవ ఎంపిటిసి ఆధ్వర్యంలో సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర, పురస్కారాలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పానెం చిన్న హనిమిరెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలాంటివారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరాచక ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలి

- వ్యూహంతో పద్ధతి ప్రకారం పని చేయాలి
- ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా కుయుక్తులు
- గెలుపు కోసం అడ్డదారులు తొక్కుతున్న అధికార పార్టీ
- ఎలాంటి పరిస్థితులు వచ్చిన ధైర్యంగా పోరాడాలి
- పర్చూరులో మనకు పోటీనే లేదు
- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



మార్టూరు, మేజర్‌న్యూస్: అధికారం కోసం అడ్డదారులు తొక్కుతున్న వైసిపి అరాచక ప్రభుత్వ కుట్రలను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఒక సైన్యంలా తిప్పికొట్టాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో మార్టూరు క్లస్టర్ వన్ నాయకులలు, కార్యకర్తలు, పేజీ నేస్తంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతలు మళ్లీ అధికారం కోసం దుర్మార్గమైన ఆలోచనలతో పెద్దదారులు తొక్కుతున్నరన్నారు. ఒక దుర్మార్గమైన వ్యక్తి తన స్వార్థం కోసం రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడని మండిపడ్డారు. ఓట్లు



వేయరని తెలిసి నా ప్రజల ఓట్లు తీసేందుకు సైతం అధికారం దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఓటు వేయడానికి రాకుండా భయభ్రాంతులకు గురి చేసేందుకు కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజలను బెదిరించి గెలవాలనుకునే వారికి గుణపాఠం తప్పదన్నారు. గతంలో ఎన్నడూ చూడని ఎక్కడా లేని విధంగా దుర్మార్గపు ఆలోచనలతో పాలన సాగిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో వారి దుర్మార్గాలకు అంతులేకుండా పోతుందని ప్రతి కార్యకర్త ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఏమరపాటు లేకుండా టెక్నాలజీని ఉపయోగిస్తూ పద్ధతి ప్రకారం పనిచేయాలన్నారు. ప్రతి ఓటును పోలింగ్ స్టేషన్ కు తీసుకువచ్చేలా బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి నాయకుడు కార్యకర్త ప్రతి ఓటర్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యూహం పనిచేసి అధికారంలోకి వచ్చే వరకు విశ్రమించవద్దన్నారు. గెలుపు కోసం అడ్డదారులు తొక్కుతున్న వారికి చరమగీతం పాడాలన్నారు. ఎలాంటి పరిస్థితులు వచ్చిన ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. పర్చూరులో మనకు పోటీనే లేదని మన గెలుపు చరిత్రలో నిలిచిపోవాలన్నారు. మూడు తరాలు గుర్తుండిపోయేలా గెలుపు ఉండాలన్నారు. ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్ర ను మార్చనుందన్నారు. ఓట్లు తొలగించేందుకు కుట్రలకు పాల్పడ్డవారు శిక్ష అనుభవిస్తున్నారని, దీనిలో భాగస్వాములు అందరూ తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేసి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసేలా ప్రతి ఒక్కరు అహర్నిశలు శ్రమించాలని పిలుపునిచ్చారు.

## దశదిన ఖర్మలో ఉగ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు సంగిశెట్టి చినముసలయ్య దశదినఖర్మ వేడుకల్లో గురువారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చినముసలయ్య చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరమార్శించారు. అనంతరం డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ చినముసలయ్య తెలుగుదేశం ఆవిర్భావం నుండి పార్టీకోసం శ్రమించిన మహానాయకుడు అని గతఎన్నికల్లో తనకోసం ఎంతో శ్రమించారని టిడిపికి చినముసలయ్య చేసిన సేవలను కొనియాడారు.

# తెదేపా, జనసేన కలయిక విజయానికి నాంది: ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి, మేజర్ న్యూస్: తెదేపా జనసేన కలయిక విజయానికి నాంది అని రాష్ట్ర భవిష్యత్తు కోసం కలసి పోరాడుదాం అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిసపాడు మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు జొన్నతాళి వద్ద గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విధ్వంసక పాలనలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు జనసేన తెదేపా ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని అందుకోసం ఇరు పార్టీల కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం వైసిపి పాలనలో అంధకారంలోకి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పునరుజ్జీవం పోసేందుకు తెదేపా జనసేన పార్టీల చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కరెంటు చార్జీల బాదుడు దారుణంగా ఉన్నదనీ సామాన్యుడు రాష్ట్రంలో బతకలేని స్థితికి వైసిపి తీసుకొచ్చిందని మండిపడ్డారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని తన సొంత జాగీరులా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. దేశ అత్యవసర స్థితి రోజుల కంటే రాష్ట్రంలో పరిస్థితులు రాను రాను దిగజారిపోతున్నాయని, వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను కలిసికట్టుగా ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోయే 56 రోజులు అవిశ్రాంతంగా పనిచేయాలని, వైసిపి విముక్తి ఆంధ్ర ప్రదేశ్ దిశగా అడుగులు వేయాలని కోరారు. రెండు పార్టీల మధ్య సున్నితమైన అంశాల్లో వివాదాలు సృష్టించటానికి వైసిపి సిద్ధంగా ఉందని సోషల్ మీడియాను వాడుకొని లేనిపోని అపోహలు రేపేలా వైసిపి చూస్తుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వివాదాస్పద అంశాలపై పూర్తిస్థాయి విచారణ తర్వాత పార్టీల అధినాయకత్వం సూచనలు మేరకు మాత్రమే స్పందించాలని సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కొరశపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు కొట్టే నరసింహారావు, వెంకటేశ్వర్లు, వెంకట్రావు, పూర్ణచంద్రరావు, శ్రీకాంత్, వెంకట్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.







## వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఇటీవల రాజీనామా చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరినాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరు నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నేతలతో నాగేశ్వరరావు కలిసివెళ్లి, వేమిరెడ్డి ని శాలువాతో సత్కరించి మద్దతు తెలియజేశారు. అనంతరం పార్టీ నేతలు ఒక్కొక్కరిని పరిచయం చేశారు. నియోజకవర్గంలోని తాజా పరిస్థితులపై కొద్దిసేపు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు వెంట ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, జనిగర్ల నాగరాజు, నార్నె రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, షేక్ రఫీ, షేక్ సలాం,పలువురు రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల కమిటీల నాయకులు హాజరయ్యారు.

## సంక్షేమ పాలన టిడిపితోనే సాధ్యం: బిఎన్



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చంద్రబాబుతోనే సంక్షేమ పాలన సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బి.ఎన్. విజయకుమార్ పేర్కొన్నారు. గురువారం చీమకుర్తి పట్టణంలోని గాంధీనగర్‌లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి పాదయాత్ర నిర్వహించి బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ వైసీపీ ఓటమి ఖాయమని నిర్ధారణ కావటంతో శాంతంగా ఉంటున్న రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందే దాడులు ముమ్మరం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మాజీ మంత్రి నారాయణను కలిసిన ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: మాజీ మంత్రివర్యులు పొంగూరు నారాయణను నెల్లూరులో టిడిపి కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌ఇతర నాయకులతో కలిసి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసి తెలుగుదేశం పార్టీలోకి కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కందుకూరు ప్రాంతానికి చెందిన టిడిపినాయకులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో దద్దాల పూజలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానంలో గురువారం కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, మండ్ల వెంకటేశ్వర్లు, ఏసీ చెంచులు, వీసి రామశాస్త్రి తదితరులు దద్దాల నారాయణను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు.

# పరీక్షల నిర్వహణకై విద్యాశాఖ మంత్రి వీక్షణా సమావేశం



బాపట్ల మేజర్‌న్యూస్ : అత్యంత కీలకమైన పదోతరగతి, ఇంటర్మీడియట్, ఒకేషనల్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అనుబంధశాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ముందుగా అన్ని జిల్లాల కలెక్టర్‌లు, అనుబంధ శాఖల అధికారులతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అమరావతి నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్, ఒకేషనల్, టెట్, డి ఎస్ సి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో సమగ్ర ప్రణాళికతో అధికారులు బాధ్యతగా పనిచేయాలని మంత్రి సత్యనారాయణ సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉత్పన్న గాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకు ముందస్తు ప్రణాళిక ఉండాలని, పరీక్షలు సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, సురేష్ మాట్లాడగా జిల్లా నుంచి కలెక్టర్ రంజిత్ బాషా, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.పరీక్షా కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి ఎలక్ట్రానిక్ డివైస్, ఫోన్, వాచీలు వంటి పరికరాలు ఏవి అనుమతించరాదన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ చూపితే ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలన్నారు. ఆర్టీసీ బస్సులు సకాలంలో నడపాలన్నారు. మొబైల్ పోలీస్ వాహనాలు ఆయా కేంద్రాల వద్ద పర్యవేక్షించేలా చూడాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించాలన్నారు. పరీక్షలు ముగిసే వరకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రాథమిక వైద్యకిట్టులు సిద్ధం చేసుకోవాలన్నారు. 144 సెక్షన్ అమలుచేయాలని, జిరాక్స్‌సెంటర్లు మూతవేయించాలని ఆదేశించారు. పరీక్షలకు ముందు ప్రశ్నాపత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లో ఉంచాలని, పరీక్షలు ముగిసిన తదుపరి ప్రశ్నాపత్రాలను భద్రపరచాలన్నారు. స్పాట్ వాల్యుయేషన్ సెంటర్లు జిల్లా కేంద్రాలలోనే ఏర్పాటు చేసుకోవాల న్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి ఒకటి నుంచి 20వతేదీ వరకు 35 కేంద్రాల్లో జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగనుండగా, జిల్లా నుంచి 19,853 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను రెండు, కస్టోడియన్స్, సిట్టింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేయాలన్నారు. ఎస్‌ఎస్‌సి పరీక్షలు 108 పరీక్షా కేంద్రాలలో మార్చి 18నుంచి 30వతేదీ వరకు జరుగుతాయని కలెక్టర్ రంజిత్ బాషా చెప్పారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరిగే పరీక్షలకు 18,910 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. అందులో 9,781 మంది బాలురు, 9,129 మంది బాలికలు ఉన్నారన్నారు. పదో తరగతి పరీక్షల కొరకు ఫ్లయింగ్‌స్క్వాడ్ ఆరు బృందాలు, ప్రాథమిక వైద్య కిట్లు, 216 మంది ఏఎన్‌ఎం లను నియమించమన్నారు.ఒకేషనల్ ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి నెల 18 నుంచి 30వ తేదీ వరకు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. 1,204 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా, ఆరు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ ఆర్ ఐ ఓ పి.యర్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిని ఎస్ విజయమ్మ పాల్గొన్నారు.

# నేడు సిఎం పర్యటనకు భారీ పోలీసు బందోబస్తీ





## బందోబస్తు విధుల్లో పోలీస్ సిబ్బంది అప్రమత్తతో ఉండాలి

### జిల్లా ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి పోలీసు అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: సిఎం పర్యటన విధుల్లో ఉన్న పోలీస్ అధికార, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పి. పరమేశ్వరరెడ్డి ఆదేశించారు. నవరత్నాలు -పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన పేదలకు ఒంగోలు నగరంలోని మల్లేశ్వరపురం, అగ్రహారం, వెంగముక్కలపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న లేఔట్‌ల్లో ఇళ్ల పట్టాల పంపిణీకి నేడు గురువారం ఒంగోలు వస్తున్న సిఎం పర్యటన భద్రతపై పోలీసు అధికారులు, సిబ్బందితో యన్.అగ్రహారంలో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసింతవరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ బందోబస్తును గూర్చి మాట్లాడుతూ బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన స్థలానికి, నిర్దేశించిన సమయానికి విధులకు హాజరై ఉండాలని,హెలిప్యాడ్ నుండి సభా వేదిక ప్రాంతం వరకు ఉన్న పాయింట్లో ఉండే అధికారులు, సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో ఎంతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, హెలిప్యాడ్, వి.ఐ.పి రూట్ బందోబస్త్, పైలాన్,సభా ప్రాంగణం, గ్యాలరీలు, పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు తెలియచేసారు.

ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. ఈ బందోబస్త్ నిమిత్తం 3 ఎఎస్పీలు, 16 డిఎస్పీలు, 50 సిఐలు, ఆర్ఐలు, 113 ఎస్సైలు, 292 ఎఎస్సైలు,హెడ్ కానిస్టేబుళ్ళు, 745 కానిస్టేబుళ్ళు, 119 ఉమన్ కానిస్టేబుళ్ళు,హెూమ్ గార్డ్స్, 275మంది హెూం గార్డులు, ఆర్ఎస్ఐ, ఏఆర్ఎస్ఐ, ఏఆర్‌హెచ్‌సీ, ఏఆర్‌పిసీ మొత్తం 1669 మంది, 20 స్పెషల్ పార్టీస్ మొత్తం 1700 మందిని కేటాయించామని ఎస్పీ తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటాలి

– ఏకేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు –



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయంలో ఎన్.ఎస్.ఎస్.విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు ముఖ్య అతిథిగా హాజరై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం పర్యావరణ కాలుష్యానికి గురి అవుతుందని, దీనిని నివారించి మానవాళి మనుగడను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తప్పకుండా మొక్కలను నాటాలని కోరారు. మొక్కలను పెంచడం ద్వారానే గాలిలో ఆక్సిజన్ శాతాన్ని గణనీయంగా పెంచవచ్చని తద్వారా ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించ వచ్చునని అన్నారు. ఏకేయూ ఎన్. ఎస్.ఎస్. సమన్వయ కర్త డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పెరగడం వల్ల అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని అన్ని విధాలా నిరోధించేందుకు ప్రతి ఒక్క పౌరుడు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయానికి చెందిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, ఏకేయూ ఎన్.ఎస్.ఎస్.విభాగం సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పొందూరు జెడ్పీ పాఠశాలలో 'అమ్మ'పై కవితా పోటీలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం పొందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు 'అమ్మ' అనే అంశంపై కవితా పోటీలు నిర్వహించారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ప్రతి నెలా జరుపుకొంటున్న 'అన్నీ తెలుసుకొందాం' కార్యక్రమాలలో భాగంగా గురువారం ముఖ్య అతిథిగా విచ్చేసిన నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు, ప్రముఖ సంఘసేవకురాలు తేళ్ళ అరుణ విద్యార్థులకు నడత - నడక, గురించి తెలియజేస్తూ విద్యార్థులు రచనా నైపుణ్యాన్ని పెంపొందించుకొనడం ఎలా..? వ్యక్తిత్వ వికాసం మొదలగు విషయాలపై స్ఫూర్తిదాయకమైన సందేశమిచ్చి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథి అరుణను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాకా జగన్మోహన్ రెడ్డితో పాటు విద్యాకమిటి మాజీ ఛైర్మన్ కప్పగంతు జయరామయ్య, రచయిత్రులు సింహాద్రి జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలలో విద్యాబోధనతో పాటు అదనంగా వినోద విజ్ఞానదాయకమైన ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను గ్రామస్థులు అభినందించారు.

# పాఠశాలలను సందర్శించిన అధికారులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాల పరిధిలో వసతులు పరిశీలిం చడానికి గురువారం మండల విద్యాశాఖ అధికారి ఆర్.కొండారెడ్డి, సెక్టార్ అధికారులు జి.సంజీవి, ఆర్.శ్రీనివాసాచారిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని అంబవరం, కొత్తపల్లి, రేగులచెలక, డిజిపేట, అయ్యలూరివారిపల్లె, నల్లమడుగుల, కొండబోయినపల్లె గ్రామాలలోని పాఠశాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రజలు సహకరించాలని గతఎన్నికల సందర్భంగా ఏవైనా ఘర్షణలు వివాదాలు ఓటర్లను ప్రభావితం చేయడం ఓటు హక్కును అడ్డుకోవడం గురించి ప్రజల నుండి సమాచారం సేకరించారు. అనంతరం డిజిపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు నాణ్యతను పరిశీలించి ఉన్నతవిద్యను అభ్యసించడానికి తగుసలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తవనం చెంచయ్య ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తవనం చెంచయ్య ఆశయాల సాధనకు కృషి చేద్దామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు పిలుపునిచ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే తవనం చెంచయ్య వర్ధంతి గురువారం సుందరయ్య భవనంలో జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ తవనం చెంచయ్య ఉద్యమ జీవితాన్ని వారి గ్రామమైన ప్రాసంగులపాడులో ప్రారంభించారన్నారు. వ్యవసాయ కూలీలకు కూలి పెంచాలని పోరాటం నిర్వహించారన్నారు. ఆ గ్రామంలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడరన్నారు. వ్యవసాయ కూలిగా జన్మించిన ఆయన కమ్యూనిస్టు నేతగా ఏధిగారన్నారు. సిపిఎం నేతగా జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారన్నారు. శాసనసభ్యునిగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. విశాఖ ఫ్యాక్టరీ కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన వ్యక్తి తవనం చెంచయ్య అని అన్నారు. పార్టీ విధానానికి కట్టుబడి జీవితాంతం నిరాడంబర జీవితాన్ని గడిపారన్నారు ఆయన ఆశయ సాధన కోసం మనందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ తవనం చెంచయ్య జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య మాట్లాడుతూ చెంచయ్య గారు ప్రజా పోరాటాలునిర్వహించి జిల్లాలో సిపిఎం ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు నిర్మించేందుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, ఎం. రమేష్, జిల్లా కమిటీ సభ్యులు తోట తిరుపతిరావు, కే. రమాదేవి, పి. కల్పన, వి. బాలకోటయ్య, కాలం సుబ్బారావు, గంటనపల్లి శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యదర్శి జి. రమేష్, ఎమ్మెల్ వి. ప్రసాద్, సువర్ణ రాజు, గంధం నరసయ్య, సూదనగుంట నరసింహారావు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వాలంటీర్లను సన్మానించిన బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో పనిచేస్తున్న వాలంటీర్లు అందరికీ వాలంటీర్లకు వందనం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఘనంగా వాలంటీర్లను వైఎస్ఆర్సిపి దర్శి నియోజకవర్గ ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి దార్శికత్వం అమూల్యమైనదని, ఆయన ముందుచూపుతో ప్రజలకు సంక్షేమ పథకాలు ఖచ్చితంగా చేరాలా చేసి సమయ పాలన ఇబ్బందులు ఎదుర్కోకుండా మారు మూల ప్రాంతంలో సైతం ఇంటి వద్దకే రాజకీయాన్ని తీసుకొచ్చిన మహాయోధుడని ఆయన నాయకత్వంలో ప్రజలు సుఖశాంతులతో ఉండగలరని నిరూపించిన మహా నేత జగన్మోహన్ రెడ్డిని అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి దీనికి ఆయన సృష్టి అయిన సచివాలయాలు ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు ప్రజలు ఇబ్బందులు పడకుండా వారి ఇంటికే చేరేసేటట్టు ఈ గ్రామ వాలంటరీ వ్యవస్థ పనిచేసేటట్లు ఏర్పాటు చేసిన మేధావి అని చెప్పవచ్చు.



వాలంటరీ వ్యవస్థ ద్వారా దేశంలో కరోనా సమయంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా పరిపాలన జరిగిందని వాలంటీర్లు ఎంతో ధైర్యసహసాలతో ప్రజలకు కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేసిన ఘనత మనం చూశాము. దేశంలోనే మన రాష్ట్రాన్ని ఈ విషయంలో మెచ్చుకున్నారంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డి దూర దృష్టికి నిదర్శనమని మారుమూల ప్రాంతం లో గ్రామం వాలంటీర్ల చేత సేవ చేసే విధానాన్ని వారికి బాధ్యతగా చూపించి అవ్వ తాతలకు పింఛన్ తో మొదలుపెట్టి ఇంట్లో ప్రతి ఒక్కరి అవసరాలను అడిగిమరీ తీర్చే వ్యక్తిగా గ్రామ వాలంటను ఏర్పాటు చేశారు. బాధ్యతలను గ్రామ వాలంటీర్లు ఎంతో చక్క గా రాష్ట్రంలో అమలు చేశారు అందువలనే దేశంలో మన గ్రామ వాలంటరీల వ్యవస్థను పరిశీలించి అన్ని రాష్ట్రాల్లో పొందుపరిచే విధంగా ప్రణాళికలు రూపొందుతున్న విషయం మనందరికీ తెలిసిందే అని ఆయన కొనియాడారు. ఇలాంటి ముఖ్యమంత్రిని 20 సంవత్సరాల వరకు మనం ముఖ్యమంత్రిగా ఎన్నుకోవా లని అందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించి ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని లక్ష్యంతో పని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రాజకీ య నాయకులు గ్రామ వాలంటీర్లను వారు ప్రజలకు చేసిన సేవలను పేరుపేరునా కొనియాడారు. అనం తరం వీరిని దుశ్శా లలతో సన్మానించి సేవా రత్న అవా ర్డు గ్రహీతలకు నగదు ప్రోత్సాహ బహుమతి అంద జేశారు. ఈ కార్యక్ర మంలో ఈయనతో పాటు ఒంగోలు జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మండల వైఎస్ ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమా నులు బ్రోసారధులు పంచాయితీ అధికారులు అందరూ పాల్గొన్నారు.

## మాగుంట సహకారంతో అభివృద్ధి పనులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మాగుంట సహకారంతో తాళ్లూరు కుంకుపాడు రోడ్డులో ఉన్న సుంకి రెడ్డి పాలెంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రారంభిం చిన సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్ వైస్ ఎంపీపీ ఐ.వెంక టేశ్వర రెడ్డి, సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి సొంత నిధులతో అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్నారని ఆయన అన్నారు.

## ముద్రగడను కలిసిన కాపు నేత పెంచికల రామకృష్ణ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామానికి చెందిన కాపు సంఘం నాయకులు పెంచికల రామకృష్ణ మాజీమంత్రివర్యులు కాపు ఉద్యమం నేత ముద్రగడ పద్మనాభంను కాకినాడ జిల్లా కిర్లంపూడిలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాపులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని యువత ముందుకు వచ్చి కాపులకు తగిన గౌరవం వచ్చే విధంగా రాజకీయాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రామ్మూర్తి ఆవుల నారాయణ, ఆకుపాటి వెంకటేష్, నీర్కట్నాయక్, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ రావుకు ఘన సన్మానం



కంభం, మేజర్‌న్యూస్: హైదరాబాద్ అంబేద్కర్ భవన్లో దళితులు, దళిత క్రిస్టియన్స్‌లపై దాడులు జరుగుతున్న సమస్యలపై సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎంపీ ప్రజెంట్ చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, జాతీయ అధ్యక్షులు నాగేశ్వరావు తెలంగాణ అధ్యక్షులు సుదర్శన్ బాబు, ఆంధ్ర కమిటీ సభ్యులు, తెలంగాణ కమిటీ సభ్యులు, జాతీయ స్థాయి కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ డైరీ క్యాలెండర్ ఇనాగరేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాటమల చెన్నకేశవరావుని ఎమ్మెల్యే ఏసిపి నవీన్ కుమార్‌ల ద్వారా ఘనంగా సన్మానించారు.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోండి



రేపల్లె, మేజర్‌న్యూస్: వైయస్సార్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ వైయస్సార్ పార్టీలో చేరుతున్నారని సోషల్ మీడియా వేదిక తప్పుడు ప్రచారాన్ని ప్రచారం చేస్తున్నారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ హ్యాట్రిక్ సాధిస్తారని భయంతో వైసిపి నాయకులు కార్యకర్తలు అలజడ సృష్టించేందుకు ఏదో ఒక కొత్త పన్నాగం అని ఇలాంటి వారిని వెంటనే గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.

## బాల్య వివాహాల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: బాల్యవివాహాల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని సిడిపిఓ రాజకుమారి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్యవివాహాల రహిత గ్రామాలపై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సార్స్ కమ్యూనిటీ సోషల్ వర్కర్ బాల కాశమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ చిన్న వయసులో బాలికలకు వివాహాలు చేస్తే భవిష్యత్తులో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటా రన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని తల్లిదండ్రులకు గ్రామస్తులకు ఎంత అవగాహన కల్పించినా వారిలో చైతన్యం రావడం లేదన్నారు. బాల్య వివాహాలు చేసిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తు తాయన్నారు. అలాంటి



వారికి ప్రభుత్వ పథకాలు కూడా వర్తించ వన్నారు. నేటి కాలంలో సెల్ఫోన్ వినియోగం వలన ఎక్కువగా బాలికలు చెడి పోతున్నారని తల్లిదండ్రులు దృష్టి పెట్టి సెల్ఫోన్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సార్డ్స్ జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, అంగన్వాడి సూపర్వైజర్ అనురాధ మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవా బావంతో పనిచేయాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్ .వాలేంటర్లు సేవా బావంతో పనిచేయాలని ఎంపీపీ యారం వనజ అన్నారు. ఉత్తమ పురస్కారాలు అందుకున్న వాలేంటర్లు ను ఎంపీపీ యారం వనజ ,గణపవరం పంచాయతీ సర్పంచ్ అంకమ్మ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో వాలేంటర్లు మహముద్దీన్ ,సుభాని ,గౌన విజయ్ తదితరులుపాల్గొన్నారు.

## 24వ తేదీ దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ పరిధి లోని అద్దేపల్లి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో ఈనెల 24వ తేదీ శ్రీసీతాదేవి సమేత శ్రీరామ, లక్ష్మణ,ఆంజనేయ స్వాముల విగ్రహల ప్రతిష్ట వైభవోపేతంగా జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేవతా మూర్తు ల విగ్రహ ప్రతిష్ట లో భాగంగా గురువా రం ఉదయం విగ్నేశ్వర పూజ,హెూమం పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమాల ను కుందేటి రమేష్, కుందేటి శ్రీమన్నారా యణ,కుందేటి శ్రీనివాసరావు,కుందేటి శ్రీరామ కోటి నరసింహారావులు పర్యవేక్షించారు.

## 25న 'ప్రబంధ యుగకర్త ఎర్రా ప్రగడ' గ్రంథావిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: పద్య సారస్వత పరిషత్ జాతీయ అధ్యక్షులు, బహు గ్రంథకర్త, ప్రముఖ కవి, మహా కవి ఎర్రన వంశీయులు చదలవాడ లక్ష్మి నరసింహా రావు పరిశోధనాత్మక దృష్టితో జీవిత కాలపు తపస్సుగా భావించి శ్రమించి రచించిన 'ప్రబంధ యుగ కర్త ఎర్రా ప్రగడ' గ్రంథావిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 25వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఒంగోలులోని రంగారాయుడు చెరువు వద్ద గల బ్రాహ్మణ సేవా సమితి కమ్యూనిటీ హాలులో నిర్వహిస్తున్నట్లు పద్య సారస్వత పరిషత్ జిల్లా శాఖ అధ్యక్షులు మాగంటి శ్రీరామమూర్తి, సంస్థ ప్రధాన కార్యదర్శి పింగళి పూర్ణ చంద్ర రావు వెల్లడించారు. గ్రంథ ఆవిష్కరణ సభకు మాగంటి శ్రీరామ మూర్తి అధ్యక్షత వహిస్తారు.బ్రిటానియా కంపెనీ విశ్రాంత అధికారి చదలవాడ బాబా జ్యోతి ప్రజ్వలన నిర్వహిస్తారు. ఒంగోలు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ జీవి సుబ్బారెడ్డి గ్రంథావిష్కర్తగా పాల్గొంటారు.'గురు సహస్రావధాని' డాక్టర్ కడిమిళ్ళ వరప్రసాద్ గ్రంథ సమీక్షకులుగా విచ్చేస్తారు. కృతికర్త చదలవాడ లక్ష్మీ నరసింహారావు, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, శతావధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యం విశిష్ట అతిథులుగా పాల్గొంటారు. ప్రముఖ లలిత సంగీత గాయకులు భాగి కృష్ణమూర్తి ఎర్రనకు పద్య గానాంజలి సమర్పిస్తారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు, కళామిత్ర మండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మ రావు, సృజన సాహిత్య సంస్థ అధ్యక్షులు గాడేపల్లి దివాకర్ దత్తు, సృజన పూర్వాధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ, అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎంవిఎస్ శాస్త్రి, విశ్వ కళాభారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ ఆత్మీయ అతిథులుగా విచ్చేస్తారు. సాహిత్యాభిమానులు, కవులు, రచయితలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రంథావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పద్య సారస్వత పరిషత్ నిర్వాహకులు కోరారు.

## వాలంటీర్లకు సన్మానం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద పట్టపు పాలెం గ్రామ సచివాలయంలో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సేవ వజ్ర, సేవారత్న,సేవా మిత్ర అవార్డుల కార్యక్రమం సర్పంచ్ ఆవల జయరామ్, సచివాలయ కన్వీనర్లు ఆవల చిన్న సోమయ్య, ఆవల జయరామ్, పుల్లా హరిబాబు అధ్యక్షతన వాలంటీర్లను శాలువాలతో సన్మానించి నగదు ప్రశంస పత్రాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడ చేపట్టానటు వంటి సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు మన రాష్ట్రంలో చేపట్టి ప్రజాదారణ పొందరన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కార్యక్రమా లను ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్లు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారన్నారు. వాలంటీర్ల ద్వారా ప్రజల ఇంటి వద్దకే చేరవేసే విధంగా ప్రతి కార్యక్రమం ప్రజల



చెంతకు చేరవేయడంలో వాలంటీర్లు పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

**వీరేపల్లి గ్రామలో....**

ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్లకు ప్రకటించిన సేవా వజ్ర, సేవా మిత్ర అవార్డుల పురస్కార కార్యక్రమంలో భాగంగా మండలంలోని వీరేపల్లి గ్రామ సచివాలయ వాలంటీర్లకు సర్పంచ్ కాకర్లపూడి వెంకట సుధారాణి, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్,మాజీ సర్పంచ్



నన్నం.పోతురాజు గురువారం వాలంటీర్లకు సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలం టీ ర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా సేవలు అందించి గ్రామస్తుల మన్ననలు పొందిన వాలంటీర్లను అభినందించారు. చౌటూరి శ్రీనివాసులు సేవా వజ్రం, ఎండ్లూరి అజయ్ బాబు సేవ రత్న10 మంది వాలంటీర్లకు సేవ మిత్ర క్యాష్ అవార్డు తోపా టు ప్రశంస పత్రాలు అందజేసి, శాలువాలతో సత్కరి ంచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.భాస్కర్, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలు భేష్

## - అవార్డులతో సన్మానించిన ఇన్‌చార్జి కరణం వెంకటేష్





వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద వేటపాలెం మండల పరిధిలోని 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమంలో వాలింటీర్లకు సేవ మిత్ర, సేవ రత్న, సేవ వజ్ర గుర్తింపు కార్యక్రమంలో చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ బాబు పాల్గొన్నారు. సభాధ్యక్షులు వివిఎస్ శర్మ మాట్లాడుతూ వేటపాలెం వాలింటీర్లు సేవ పరంగా రాష్ట్రంలో 5వ స్థానంలో ఉన్నదని తెలుపుటకు సంతోసిస్తున్నామని అన్నారు. మాజీ ఎంపిటీసి కట్టా గంగయ్య మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చాక వాలింటీర్లను నియమించి వారితో గ్రామ పరిధిలోని ప్రజా అవసరాలకు సంబంధించి వివిధ బాధ్యతలు ఇవ్వడం వల్ల ఆథార్, రేషన్, బర్త్, డెత్,ఓటర్ కార్డులు అన్ని తక్కువ సమయంలో వాలింటర్ల సహకారంతో సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్నాయని, రేషన్, పెన్షన్లు (వితంతు, వృద్దప్య) సకాలంలో ఇంటివద్దనే అందించడం జరుగుతుందని అన్నారు. వాలంటీర్లుగా గుర్తింపు పొందిన సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్రా వాలంటీర్లు ఎప్పటిలాగే మీ సేవలు ప్రజలకు మరింతగా అందించాలని కోరుతూ, వాలంటీర్లుగా గుర్తింపు రాని వారు కూడా మీ సేవలు మెరుగుపరచుకొని గుర్తింపు పొందాలని ఆశిస్తున్నానని అన్నారు. చివరిగా వాలంటీర్లకు పురస్కారాలు అందించడం జరిగింది.వారిలో సేవ వజ్ర కె రమేష్ పాపాయిపాలెం, హెప్సీబా అక్కయ్యపాలెం పంచాయతీ, సేవా వజ్రాగా ఐదుగురు గుర్తింపు పొందారు. వారిలో చాంద్ ప్రియా బల్ల పందిళ్ళ పల్లి 2, ఏ నాగ మల్లేశ్వరి రామన్నపేట 3, అందె గీతా మల్లిక వేటపాలెం 3, టి.సాంబాజీ రెడ్డి వేటపాలెం 2,షేక్ అప్సర భాను దేశాయిపేట 4 లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, ఆర్బికే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, యువత అధ్యక్షులు ఆవుల అశోక్,అందె కృష్ణ, కట్టా గంగయ్య, జంగిలి రామారావు, కట్టా జార్జ్ సామ్యూల్, కర్ణ లక్ష్మరావు, నంగు ప్రభాకర్ రెడ్డి, జిడుగు మస్తాన్, ఆవుల కొండలు, షేక్ కజ్జీ, బుర్ల శివ, పులి హరికృష్ణ, కర్ర వెంకటేశ్వర్లు, కే.విజయ్, ఎంపీడీఓ రూతమ్మ, ఏఓ కాశీ విశ్వనాథ్, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

## గురవయ్య మృతి టిడిపికి తీరని లోటు

దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి నాయకులు వల్లెపు గురవయ్య మృతి టిడిపికి తీరని లోటు అని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్డులో తెలుగు దేశం పార్టీ నాయకుడు, మాజీ ఎ.యం.సి డైరెక్టర్ వల్లెపు నారాయణ తండ్రి గురవయ్య అనారోగ్యం కారణంగా బుధవారం సాయంత్రం మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కౌన్సిలర్లు దత్తు, రంగా, దినకర్, రామగిరి, తెలుగుదేశం పార్టీ నాయకులు సైదారావు, నాగూర్, శ్రీనాథ్, అంజి నాయుడు పత్తిపాటి, గోగినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేసిన బూచేపల్లి

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని లింగన్న పాలెం గ్రామానికి చెందిన బండి వెంకటేశ్వర రెడ్డికి సియం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.60 వేలును మాజీ ఎమెల్యే, నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అందచేశారు. అనంతరం నియోజకవర్గం పరిధిలోని మత్స్యకార సొసైటీ సభ్యులు శివ ప్రసాద్ రెడ్డిని కలిశారు.



## అద్దంకిలో 27న మెగా జాబ్ మేళా

అద్దంకి , మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం మరియు వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జి పానెం హనిమి రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు తెలియజేశారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు హెటెరో ల్యాబ్స్ లిమిటెడ్, కృష్ణపట్నం పోర్ట్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐసిఐసిఐ బ్యాంక్, డైకిన్, రిలయన్స్ జియో, యాక్సిస్ బ్యాంక్, జోయాలుకాస్ అరబిందో, వంటి 25 కంపెనీలతో 2500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించబడు తుందన్నారు. మరిన్ని వివరాలకు 9542970871, 7989697996 మరియు టోల్ ఫ్రీ నెంబర్ 9988853335 నంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

## సచివాలయం-3కి కూలర్ బహుకరణ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం 3వ సచివాలయాన్ని సందర్శించే ప్రజల అవసరాల నిమిత్తం వాక ఈశ్వరమ్మ భర్త( కీర్తిశేషులు) వాక సూర్య నారాయణ జ్ఞాపకార్థం హయ్యర్ వాటర్ కూల్ అండ్ హాట్ డిస్పెన్సర్‌ను క్లస్టర్ 19 వాలంటీర్ హుమయున్ బాషాకు గురువారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వాలంటీర్ బాషా మాట్లాడుతూ మా క్లస్టర్ పరిధిలోని ప్రజలు(దాతలు) గతంలో పంచాయితీ అవసరాలకు చెత్త తరలించే రిక్షా కూడా సహాయార్థంగా ఇచ్చినట్లు తెలిపారు.



## సమాజంలో వాలంటీర్ల పాత్ర కీలకమైనది

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్ల వ్యవస్థ సమాజంలో ప్రజలకు సేవ చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నదని అద్దంకి వైసీపీ ఇంచార్జ్ పా నేమ్ హనీ మీ రెడ్డి అన్నారు గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో వాలంటీర్ల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆయన



మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్ల వ్యవస్థ దేశానికే కొలమానంగా ఉందని ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా వాలంటరీ సేవలందిస్తున్నారని ఆయన అన్నారు రానున్న రోజుల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా వాలంటీర్లను ఆయన ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ చింత రామారావు జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు వైసిపి సీనియర్ నాయకులు ఒరుగంటి కోటిరెడ్డి బొల్లినేని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సభ

## - విగ్రహావిష్కరణలో ఏపీ ఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి





మార్కాపురం, మేజర్‌న్యూస్: రెడ్డి సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో భారతదేశం స్వాతంత్రం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారిపై దండయాత్ర చేసి వీర మరణం పొందిన ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు, ధీరుడు రెడ్డి ముద్దుబిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కన్నులపండుగలా జరిపారు. మార్కాపురం నియోజకవర్గ రెడ్డి సంక్షేమ సంఘం కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి రెడ్డి బంధువుకి ధన్యవాదములు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపిఐఐసి చైర్మన్, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, మార్కాపురం వార్డు కౌన్సిలర్లు, రెడ్డి సంఘం సభ్యులు మార్కాపురం టౌన్ అధ్యక్షులు తిరుమలరెడ్డి వెంకటరామిరెడ్డి, మార్కాపురం మండల అధ్యక్షులు కుందూరు రమణారెడ్డి, గౌరవ అధ్యక్షులు వెన్న వెంకట్ రెడ్డి, టౌన్ కార్యదర్శి బట్టగిరి శివారెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి, కందుల లక్ష్మీ రెడ్డి, రావి చెంచిరెడ్డి, చిట్టిరెడ్డి నరసింహారెడ్డి, గోగిరెడ్డి నారాయణరెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, కొమ్మిరెడ్డి రామకృష్ణారెడ్డి, చదలవాడ రామిరెడ్డి, గొల్లమారి కాశిరెడ్డి, దండా వెంకటరెడ్డి, కందుల బలరాం రెడ్డి, కుందూరు మల్లారెడ్డి, ఆర్వి సుబ్బారెడ్డి, రెడ్డి సంఘం సభ్యుల చేతుల మీదుగా విగ్రహావిష్కరణ, నూతనంగా ఏర్పాటు చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జంక్షన్ బోర్డును రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.

## విశ్వబ్రాహ్మణ యువకులకు ఉచిత సామూహిక ఉపనయన కార్యక్రమం

అద్దంకి, మేజర్ న్యూస్: కనిగిరి ప్రాంత విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ యువకులకు ఉచిత సామూహిక ఉపనయన కార్యక్రమం ఈనెల 29వ తేదీన ప్రకాశం జిల్లా కనిగిరి లోని సాయి మణికంఠ హార్డ్వేర్ షాప్ గోడౌన్ ప్రాంగణంలో జరగనుందని ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి తెలిపారు. పట్టణంలోని సంఘ కార్యాలయం వద్ద గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అర్హులైన యువకులు ఈనెల 25వ తేదీ లోపు ఉపనయన కార్య నిర్వాహణ ప్రధాన కర్త వేద పురోహితులు బ్రహ్మశ్రీ ఆకుమళ్ల మోహన్ (9949364775) ను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. పేర్లు నమోదు చేసుకున్న యువకులు 28వ తేదీ సాయంత్రానికి కనిగిరిలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణం వద్దకు చేరుకోవాల్సిందిగా తెలిపారు. అక్కడ అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అర్హులైన విశ్వబ్రాహ్మణ యువకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి పొన్నపల్లి బ్రహ్మానందం, జిల్లా యూత్ అధ్యక్షులు తువ్వపాటి జనార్ధన చారి, చింతలపూడి వీరయ్య చారి, ఏలూరు వీర బ్రహ్మచారి ఉన్నారు.



## రైతుల అభివృద్ధే మాగుంట ధ్యేయం



సింగరాయకొండ,, మేజర్‌న్యూస్: మండల రైతులు పొలాలు, పంట కాలువలు పొవుటకు ఇబ్బందులు పడుతున్నాం అని ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డికి, మాగుంట రాఘవ్ రెడ్డి దృష్టికి తీసుకొనిపోగా వారు వెంటనే స్పందించి తమ సొంత నిధులతో రైతులు, ప్రజల అవసరాల కొరకు జెసిబిలను ఏర్పాటు చేసి పొలాలకు పోవు రహదారులు, నీటి చెరువుల కాలువలు పరిశుభ్రతంగా ఉండాలని రైతులందరూ బాగుండాలి. ప్రజలకి ఉపయోగపరమైన పనులు చేయడానికి ముందుకు వచ్చి పాకల, పుల్లపాలెం, సోమరాజు పల్లి, కలికివాయి గ్రామాల్లోని చెరువులు, పంట కాలువలలోని జంగిల్ క్లియరెన్స్ చేయడం జరిగింది. సింగరాయకొండ మండల రైతులు ప్రజలు మాగుంట కుటుంబానికి అండగా ఉంటామని షేక్ నాసిర్ తెలియచేశారు.

# నేడు టిడిపి ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే గొట్టిపాటి సమావేశం

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని గురిజేపల్లి తంగేడు మల్లి చవిటి పాలెం బండి వారి పాలెం గ్రామంలోని టిడిపి నాయకులు ముఖ్య కార్యకర్తలతో శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు నందు గల ఎమ్మెల్యే గొట్టిపాటి అతిథి గృహంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొట్టిపాటి ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని కావున ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు సమావేశానికి హాజరు అవ్వాలని బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# 50 మంది విద్యార్థినీలకు పరీక్ష సామాగ్రి పంపిణీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గురువారం యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సొంత నిధులతో గిద్దలూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇంటర్ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసిస్తున్న 50 మంది విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి అట్టలు పెన్నెలు పెన్సిల్స్ తదితర విద్యా సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ చిన్నతనంలోనే సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయులు చెప్పే పాటలను శ్రద్ధగా వింటూ అర్థం చేసుకొని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మార్చి ఒకటి నుంచి జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసు కరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వేణు గోపాల్ సభ్యులు రత్నం, శ్రీనివాసులు, నాయబ్, నాగరాజు, సిద్దయ్య, సుభాని పాల్గొన్నారు.



# పట్టణంలో అన్నా రాంబాబు విస్తృత పర్యటన

పొదిలి,మేజర్‌న్యూస్: గిద్దలూరు శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు గురువారం పట్టణంలో విస్తృతంగా పర్యటించి నాయకులు,కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం శివాలయం ఛైర్మన్ యక్కలి శేషగిరిరావు,రెడ్డి జేఏసి డాక్టర్స్ విభాగం సహాయకార్యదర్శి యర్రం వెంకటరెడ్డి,ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్ శివాసంలో,కరుణ ఇండియన్ గ్యాస్ ఏజన్సీ కార్యాలయంలో మాజీ జడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావులను ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తనకు మద్దతు తెలిపి రానున ఎన్నికల్లో గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,కెవి రమణారెడ్డి,మాజీ ఏఎంసి ఛైర్మన్లు గుజ్జుల రమణారెడ్డి,వై వెంకటేశ్వర్లు,మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరసింహారావు, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి,పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,క్లాస్‌వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి,,జిల్లా వైకాపా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి,మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల గిరిబాబురెడ్డి,మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు అనికాళ్ళ ఈశ్వరరెడ్డి,మాజీ అధ్యక్షులు కొత్తపులి బ్రహ్మారెడ్డి,కంబాలపాడు మాజీ సర్పంచ్,నగరపంచాయతీ బిసి సెల్ అధ్యక్షులు పులిగొర్ల శ్రీనివాస్‌యాదవ్,పలిగొర్ల వెంకట్రావ్,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి,మాజీ వార్డు సభ్యులు ఛోటా ఖాశిం,మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్,ముల్లా హసన్‌వలి,షేక్ నాయబా,ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా యర్రం తనయుడు షణ్ముఖరెడ్డి పుట్టినరోజు వేడుకలు

పొదిలి,మేజర్‌న్యూస్: ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు,రాష్ట్ర రెడ్డి జేఏసి డాక్టర్స్ విభాగం సహాయ కార్యదర్శి యర్రం వెంకటరెడ్డి కుమారుడు యర్రం షణ్ముఖరెడ్డి పుట్టినరోజు వేడుకలు శ్రీశైలం మల్లికార్జునస్వామి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుడి ఆవరణలో ఉన్న పేదలకు సహాయం అందించారు.



# పేదల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహోన్నత వ్యక్తి పిచ్చిరెడ్డి

## – దివంగత మాజీ ఎమ్మెల్యే సానికొమ్ము విగ్రహ శంఖుస్థాపన కార్యక్రమంలో అన్నా





పొదిలి,మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో పేదల హృదయాల్లో దివంగత మాజీ ఎమ్మెల్యే సానికొమ్ము పిచ్చిరెడ్డి సుస్థిర స్థానం సంపాదించుకున్నరని గిద్దలూరు ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు,ఏపి ఐఐసి ఛైర్మన్ జంకె వెంకటరెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డిలు అన్నారు. గురువారం స్థానిక పెద్దబస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేయనున్న దివంగత మాజీ ఎమ్మెల్యే సానికొమ్ము పిచ్చిరెడ్డి విగ్రహ శంఖుస్థాపన కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో రెండు పర్యాలు శాసన సభ్యులుగా గెలిచి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. పొదిలిలో ఆర్టీసిడిపో, పొగాకుబోర్డు, బాలికల ఉన్నత పాఠశాల తీసుకొచ్చి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. తొలుత దివంగత ముఖ్యంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డివిగ్రహానికి,దివంగత మాజీ ఎమ్మెల్యే సానికొమ్ము పిచ్చిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,కెవి రమణారెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్లు గుజ్జుల రమణారెడ్డి,వై వెంకటేశ్వర్లు, మర్రిపూడి,కొనకనమిట్ల ఎంపిపిలు వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరసింహారావు,మొరబోయిన మురళీకృష్ణయాదవ్,మాజీ జడ్పిటిసి వి సాయిరాజేశ్వరావు,జిల్లా ప్రధానకార్యదర్శి జి శ్రీనివాసులు,శివాలయం ఛైర్మన్ యక్కలి శేషగిరి,మాజీ ఛైర్మన్ కంకణాల రమేష్, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి,పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ,క్లాస్‌వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి,ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్,జిల్లా వైకాపా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి,మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల గిరిబాబురెడ్డి,తాతా సత్యం,భూమా రమేష్,కొత్తరి శ్రీను,మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం షిరోజ్,రాష్ట్ర రెడ్డి జేఏసి డాక్టర్స్ విభాగం సహాయ కార్యదర్శి యర్రం వెంకటరెడ్డి, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు అనికాళ్ళ ఈశ్వరరెడ్డి,మాజీ అధ్యక్షులు కొత్తపులి బ్రహ్మారెడ్డి,కంబాలపాడు మాజీ సర్పంచ్,నగరపంచాయతీ బిసి సెల్ అధ్యక్షులు పులిగొర్ల శ్రీనివాస్‌యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి,మాజీ వార్డు సభ్యులు ఛోటా ఖాశిం,మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్,ముల్లా హసన్‌వలి,షేక్ నాయబా,ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు,యూత్ నాయకులు ముక్కు శ్రీనివాసరెడ్డి,యర్మారెడ్డి రాజశేఖరరెడ్డి,కసిరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శుభకార్యానికి కరణం వెంకటేష్ హాజరు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు ఓ శుభకార్యానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. స్థానిక ది కిరాణా మర్చంట్ అసోసి యేషన్ కళ్యాణ మండపంలో గురువారం వంకా మణికంఠ వారి నూతన గృహ ప్రవేశ వేడుక నిర్వహించగా కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సత్యన్నారాయణ వ్రతంలో కరణం వెంకటేష్‌బాబు పాల్గొని, మణికంఠ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు, మణికంఠ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

## –ముఖ్య అతిథిగా కరణం వెంకటేష్‌బాబు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: శ్రీజానకీ రామాంజనేయ స్వామి పాలరాతి విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. స్థానిక జనహార్‌నగర్‌లోని శ్రీజానకీ రామాంజనేయ స్వామి దేవాలయంలో పాలరాతి విగ్రహ ప్రతిష్ఠ గురువారం



నిర్వహించగా ముఖ్య అతిధిగా కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, వైసీపీ నాయకులు కరణం వెంకటేషబాబుకు ఘన స్వాగతం పలుకుతూ గజ మాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, కొమ్మూరి రాజేష్, కట్టా రాము, వెంకట స్వామి, దేవస్థాన కమిటీ ప్రెసిడెంట్ ఉదయ ప్రసాద్(బుజ్జి), వంగర శ్రీనివాసరావు, జొన్నదుల శ్రీనివాసరావు, బుడ్డబత్తుని ఆంజనేయప్రసాద్, బూదాటి పూర్ణచంద్రరావు, వల్లెపు శ్రీనివాసరావు, తుమ్మ వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎం కొండయ్యను కలిసిన చిరంజీవి

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంఎం కొండయ్యను పట్టభద్రుల శాసన మండలి సభ్యుడు వేపాడ చిరంజీవి కలుసు కున్నారు. స్థానిక కొత్తపేటలోని టిడిపి కార్యాలయంలో గురువారం ఎంఎం కొండయ్యను మర్యాద పూర్వకంగా కల్సి వేపాడ చిరంజీవి పుష్ప గుచ్ఛం అందజేశాడు. చిరంజీవి ఎంఎం కొండయ్యతో పాటు నియోజకవర్గ యువనేత యం గౌరీ అమర్నాథ్‌ను కూడా మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.



# పంచాయితీ భవన నిర్మాణానికి హైమా సుబ్బారావు విరాళం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: పంచాయితీ రెండో అంతస్థు భవన నిర్మాణానికి డాక్టర్ హైమా సుబ్బారావు విరాళం అందజేశారు. స్థానిక రామకృష్ణాపురం పంచాయితీ కార్యాలయ రెండవ అందస్థు నిర్మాణానికి గురువారం డాక్టర్ హైమా సుబ్బారావు తన వంతు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హైమా సుబ్బారావు మాట్లాడుతూ రూ.50వేల నగదును రామకృష్ణాపురం పంచాయితీ రెండో అంతస్థు భవన నిర్మాణానికి తన వంతు ఆర్థిక సాయం అందజేశానని తెలిపారు. విరాళం నగదు రూ.50వేలను పంచాయితీ సెక్రటరీ కిరణ్‌కుమార్‌కు అందజేశామన్నారు. ఈ కార్య క్రమంలో దివి జయరాం, వెంకటేశ్వరరెడ్డి పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.



# నాసిక శివాజి ఉత్తమ గ్రంథపాలకుడు

చీరాల, మేజర్ న్యూస్: ఒంగోలు రైస్ గాంధీ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రంథపాలకుడు గా పనిచేస్తున్న నాసిక శివాజికి ఉత్తమ అవార్డు దక్కినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక దేవాంగపురి గ్రామానికి చెందిన నాసిక శివాజి విద్యార్థులకు ఉత్తమ సేవలు అందజేసినందుకు గాను బీల్ స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ నాసిక శివాజికి ఉత్తమ గ్రంథపాలకుడు అవార్డును బహు కరించారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం శివుడు మాట్లాడుతూ నాసిక శివాజి గత 15 సంవత్సరాలుగా వివిధ స్థాయిలలో గ్రంథ పాలకుడుగా విశేష సేవలందించారని గుర్తు చేశారు. ఉత్తమ గ్రంథ పాలకుడు అవార్డును అందుకున్న నాసిక శివాజిని కళాశాల ఛైర్మన్ ఇస్కాల చిన్నరంగమన్నార్, ప్రిన్సిపాల్ డాక్టర్ కెవి సుబ్రమణ్యం, డైరెక్టర్ ఎవి భాస్కర్‌రావు, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



## మత్స్యకార కుటుంబానికి ఆర్ధిక సహాయం

కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణం లోని ముత్తరాశిపాలెం కు చెందిన మత్స్యకారుల మహిళ కొండెబోయిన రాగమ్మ అనారోగ్యం కారణాలరో మృతి చెందారు. మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు కొంగల నాగరాజు సంఘంలోని సభ్యులతో కలిసి రాగమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. మత్స్య కార సంఘం తరపున పది వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ముత్తరాశి మత్స్యకారులు కందు కూరు పట్టణ ప్రాంతంలో నివాశం ఉంటూ అనుకోని పరిస్థితులలో మృతి చెందిన యెడల వారి కుటుంబాలకు మత్స్యకారుల సంఘం తరుపున సహాయంగా, అండగా వుంటామని సంఘం అధ్యక్షుడు కొంగల నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం సభ్యులు మోసంగి కోటేశ్వరరావు, కొండెబోయిన శ్రీనువాసులు, పంది పోతురాజు, రుద్రబోయిన రాజు, చింతరబోయిన నాగమల్లి, పంది మాల్యాద్రి, మోసంగి హరి, దొడ్డిపల్లి జగధీష్, బైనీడీ రమేష్, పంది రామారావు, చంద్ర, రామకృష్ణ, ప్రసాద్, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## విద్యారినీలకు దిండ్లు పంపిణీ

కందుకూరు,మేజర్‌న్యూస్: పట్టణంలోని బాలికాసదనంలో విద్యార్థులకు వారి అవసరార్థం దిండ్లను పలుకూరు సర్పంచ్ వీరమల్లు శ్రీను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేదరికంతో ఇబ్బందులు పడుతూ మీ పిల్లల చదువు కొనసాగించలేని వారికి ప్రభు త్వాలు సంక్షేమ హాస్టల్లను ఏర్పాటు చేసి ఆ పిల్లల ఉన్నత చదువులకు దోహదపడు తున్నాయి అని అన్నారు. హాస్టళ్లకు దాత సహాయం ఎంతో అవసరం అవుతుందని ఉన్నత స్థాయిలో ఉండి వారు ఏర్పాటు చేసుకునే అనేక కార్యక్రమాలకు వృధా ఖర్చులు చేయకుండా పేద విద్యార్థులకు అవసరమైనటువంటి వసతులను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కోటేశ్వరమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అసత్య ప్రచారం మానుకోవలి

పొదిలి మేజర్ న్యూస్ : మార్కాపురం నియోజకవర్గం ప్రజలకు ఐ ఆర్ స్ కాల్ ద్వారా మార్కాపురం టిడిపి అభ్యర్థి చింతల చెరువు సూర్య నారాయణ అని కొన్ని ఫోన్స్ రావడం అసత్య ప్రచారం మైండ్ గేమ్ అని తెలియచేశారు. మార్కాపురం నియోజకవర్గంలో అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డి రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం అని ప్రకాశం జిల్లా తెలుగు యువత కార్యదర్శి దామిరెడ్డి అంజిరెడ్డి అన్నారు.



## మార్చి 2న ఛలో అద్దంకి.. కరపత్రం ఆవిష్కరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి జిల్లాల రాష్ర పర్యటనలో భాగంగా గురువారం చీమకుర్తి క్రిష్టియన్‌పాలెంలోని కమ్యునిటీ హాలులో మార్చి2న జరిగే ఛలో అద్దంకి కరపత్రం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బొంతా దాసు, యంఆర్‌పియస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని మార్చి2న ఛలో



అద్దంకి ఉమ్మడి ప్రకాశం జిల్లా సమావేశంలోను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా యంఆర్‌పియస్ ప్రకాశం జిల్లా లీగల్ అడ్వయిజర్ పాలిపోగు బాబురావు మాట్లాడుతూ మార్చి2న ఛలో అద్దంకి సమావేశానికి ముఖ్యఅతిదిగా మాన్యశ్రీ మంద కృష్ణమాదిగ పాల్గొంటారని, కావున ప్రతి గ్రామం నుండి ప్రజలు భారీగా తరలిరావాలని, మాదిగలు మొత్తం ఏకంకావాలని, అధే విధంగా రానున్న ఎన్నికలలో ఏ పార్టీ అయితే ఎస్సీ రిజర్వేషన్లకు మద్దతుగా ఉంటాయో, ఆ పార్టీలకు మాదిగల సపోర్టు ఉంటుందని, ఎస్సీ వర్గకరణకు వ్యతిరేకంగా వ్యవహరించిన ఏ రాజకీయ పార్టీలను అయినా మాదిగలు తగిన బుద్ది చెబుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల యంఆర్‌పియస్ అధ్యక్షులు జడ విజయ్, యంయస్‌పి ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల జక్రయ్య, యంఆర్‌పియస్ సీనియర్ నాయకులు బుట్టి సాల్మన్, జంగ్రాజుపల్లి యాకోబు, ఎల్.కోటేశ్వరరావు, ఏ.చిరంజీవి, బిరుదుల లింగయ్య, వంశీ, విజయ్, ప్రభు, కర్ణా ప్రసాదు, పాటిబండ్ల బిక్షాలు, ఎన్.యలమంద తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రావాలి... రాష్టం బాగుపడాలి



కందుకూరు, మేజర్‌న్యూస్: చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలందరూ బలంగా కోరుకుంటున్నారని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని 2 వ వార్డు ఉర్దూ స్కూల్ ప్రాంతంలో గురువారం సాయంత్రం ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా సూపర్ సిక్స్ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈసారి రాబోయేది తెలుగుదేశం - జనసేన కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు విధానాలు, చేతగాని పరిపాలనను ప్రజలు భరించలేని స్థితికి వచ్చారని అన్నారు. మాయ మాటలు తప్ప ఈ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి లేదని, ప్రజలంతా గత తెలుగుదేశం ప్రభుత్వ పాలన గుర్తుకు తెచ్చుకుని మరోసారి అలాంటి పాలనే కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. మహిళలు, యువత, రైతులు, అన్ని వర్గాల ప్రజలు మెచ్చేలా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోను రూపొందించారని నాగేశ్వరరావు తెలిపారు. ప్రజలకు నరకం చూపిస్తున్న జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపాలన్నదే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల ఉమ్మడి ఆశయమని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈసారి వైసీపీకి ఛాన్స్ ఇవ్వద్దని నాగేశ్వరరావు స్థానికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షులు షేక్ నాగూర్, వార్డు నాయకులు యర్రా ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవ చేస్తున్న వాలెంటీర్లు అభినందనీయులు

### -మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి

కందుకూరు,మేజర్‌న్యూస్: పట్టణంలోని 7వ సచివాలయం తూర్పు వడ్డి పాలెం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూచనలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం వాలెంటీర్లు కు అందిస్తున్న సేవా పురస్కారాల్లో ప్రధానమైన సేవా వజ్రకు ఎంపికైన ఉచ్చులూరి తిరుపాలు కు గోల్డ్ మెడల్, బ్యాడ్జ్,సేవా పత్రం అందించి దుశ్శాలువను కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలెంటీర్లు స్వచ్ఛందంగా గౌరవ వేతనంతో నిస్వార్థ సేవ చేస్తున్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వాలెంటీర్లు తీసుకెళ్ళారు అని వారి సేవలను గుర్తించి సేవా వజ్ర , సేవా రత్న, సేవా మిత్ర పుర?ష్కారాలు అందించడం జరుగుతుంది అని అన్నారు . మీకు అందిస్తున్న నగదు ప్రోత్సాహం మీకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, రెవెన్యూ ఆఫీసర్ రాజు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస రావు, దాసరి మాల్యాద్రి, సచివాలయం కన్వీనర్లు దాసరి బాలాజీ, వెలిచర్ల రమాదేవి, సూపర్ వైజర్ యస్. ఎ కార్తీక్, అజయ్, సచివాలయం అడ్మిన్ సెక్రటరీలు చేవూరి సురేంద్ర,దర్శి నారాయణ, ఎనిపల నవీన్, నాయకులు సాధు మాధవరావు, తన్నీరు రమేష్ , సచివాలయం సిబ్బంది, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గొట్టిపాటికి సంఘీభావం తెలిపిన నేతలు

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని కామేపల్లి గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షులు గుండప్ప నేని రామారావు గుండప్ప నేని నరసింహారావు గుండప్ప నేని శ్రీనివాసరావు హనుమంతరావు గంటా రంగారావు గాడి పత్రి సాంబయ్య శివన్నారాయణ గ్రామా నికి చెందిన మరి కొంతమంది నాయకులు జొన్నతాలిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ఎమ్మెల్యే గొట్టిపాటిని కలిసి తన సంఘీభావం తెలిపారు అంతకుముందు మండలానికి చెందిన సజ్జాపురం మాజీ ఎంపీటీసీ చింతకాయల లక్ష్మయ్య తన అనుయాయులతో ఎమ్మెల్యే గొట్టిపాటిని కలిసి సంఘీభావం తెలిపారు రానున్న రోజుల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తామని నాయకులు ప్రకటించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గారి పత్రి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు వాలంటీర్లు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ప్రభుత్వానికి, పేదలకూ మధ్య వారధిగా వాలంటీర్ వ్యవస్థ విశేష సేవలందిస్తుందని రాష్ట్ర మంత్రి, సంతనూతలపాడు వైఎస్సార్‌పార్టీ సమన్వయకర్త మేరుగ నాగార్జున పేర్కొన్నారు. గురువారం చీమకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమావేశం హాలులో వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని వాలంటీర్ వ్యవస్థ రాష్ట్రంలో సంక్షేమాన్ని అందజే యడంలో కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతి నెల సామాన్య ప్రజలకు ఆసరగా నిలుస్తున్న ఘనత వాలంటీర్లకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, పట్టణ జేసిఎస్ ఇన్‌చార్జి మంచా హరికృష్ణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, అధికారులు, వైఎస్సార్‌పార్టీ నాయకులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి ముస్లిం మైనార్టీ సెల్

## రాష్ట్ర కార్యదర్శిగా గడ్డం మస్తాన్ వలి

మార్టూరు, మేజర్‌న్యూస్: వైసిపి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా గడ్డం మస్తాన్ వలి నియమితులయ్యారు. వైసిపి ఆవిర్భావం నుంచి మస్తాన్ వలి పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేస్తున్నాడు. ప్రస్తుతం బాపట్ల జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రటరీగా ఉన్నారు. గతంలో బాపట్ల పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా పనిచేశాడు. ఇటీవల జిల్లా మొత్తం పర్యటించి ముస్లిం మైనార్టీలను వైసీపీ వైపు ఆకర్షితులయ్యేలా చేశారు. ముస్లింలకు వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వచ్చే ఎన్నికల్లో మళ్లీ పార్టీని గెలిపించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని మస్తాన్ వలి తెలిపారు. తనకు పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, పదవి వచ్చేందుకు సహకరించిన రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షులు విక్టర్ ఖాదర్ బాషాకు, జిల్లా వైసీపీ అధ్యక్షులు మోపిదేవి వెంకట రమణ రావు, రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, మంత్రి మేరుగ నాగార్జున, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, పర్చూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి ఎడం బాలాజీ, మాజీ ఇన్చార్జి రావి రామనాథం బాబు, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ఆ మంచి కృష్ణమోహన్, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ, మార్కెటింగ్ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## వైకాపాను వీడి తెదేపాకు జై కొట్టిన వైస్ ఛైర్మన్, ఇరువురు కౌన్సిలర్లు

అద్దంకి ,మేజర్ న్యూస్ : అద్దంకి మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ తో పాటు ఇద్దరు కౌన్సిలర్లు వైకాపా ను వీడి తెదేపాకు జై కొట్టారు. వైకాపాకు చెందిన మున్సిపల్ వైస్ ఛైర్మన్ తో పాటు 8,13 వార్డ్ కౌన్సిలర్లు బొజ్జ వెంకటేశ్వర్లు, కొనిజేటి విజయలక్ష్మిలు తెదేపా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కు సంఘీభావం తెలిపారు. మార్టూరు మండలం జొన్న తాళి క్యాంపు కార్యాలయం వద్ద గురువారం సాయంత్రం ఎమ్మెల్యే వట్టిపాటి రవికుమార్ ని కలిసి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ విషయం గురువారం సాయంత్రం నుండి పలు సామాజిక మాధ్యమాల్లో విశేష ప్రచారం జరిగింది. గత కొంతకాలంగా వైకాపాకు చెందిన పలువురు కౌన్సిలర్లకు పార్టీలో ప్రాధాన్యం తగ్గినట్లు భావించి అసంతృప్తితో ఉన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు అనేక దఫాలుగా వారితో చర్చలు జరిపారు. అయినప్పటికీ వైస్ ఛైర్మన్ తో పాటు ఇద్దరు కౌన్సిలర్లు ఎమ్మెల్యే గొట్టిపాటి





రవికుమార్ కు సంఘీభావం తెలిపారు. ఇదే బాటలో మరికొందరు కౌన్సిలర్లు సమాయత్తమవుతున్నట్లు సమాచారం.






# నేడు సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

**- ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదగా పేదలకు పట్టాలు పంపిణీ**
**- ఎన్.అగ్రహారం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 23వ తేదీన ఒంగోలు మండల పరిధిలోని ఎన్. అగ్రహారం వద్ద జరుగు పట్టాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొననున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యక్రమం ఏర్పాట్లను సెర్ప్ సీ.ఈ.వోఏ ఎండి ఇంతియాజ్, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్, శాసనమండలి సభ్యులు తలసిల రఘురాం, స్థానిక శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మేయర్ గంగాడ సుజాత, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ఎస్పీ పి. పరమేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రేపు ముఖ్యమంత్రి చేతుల మీదుగా తొలి విడతలో ఒంగోలు నియోజక వర్గ పరిధి లోని 21 వేల మంది అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

గతంలో జిల్లా పరిధిలో ఇంత పెద్ద ఎత్తున పట్టాల పంపిణీ కార్యక్రమం జరగలేదని, రేపు ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా చేపట్టనున్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పట్టాలు పంపిణీతో పాటు ఇళ్లు కట్టించే కార్యక్రమం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ టౌన్ షిప్‌లో స్కూల్, అంగన్వాడీ కేంద్రం, బరియల్ గ్రౌండ్స్, ఆరోగ్య కేంద్రం తదితర అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న రోజు రానేవచ్చిందని, ఈ నెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా తొలి విడతలో ఒంగోలు శాసన సభ నియోజక వర్గ పరిధి లో సుమారు 21 వేల మంది అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని 230 కోట్ల రూపాయలు వెచ్చించి రైతుల వద్ద నుండి భూమిని కొనుగోలు చేసి పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 70 శాతం మేర రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయ్యిందని తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మరికొంత మంది ఇటీవల దరఖాస్తు చేసుకోవడం జరిగిందనీ, ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హత మేరకు వారికి కూడా రెండో విడతలో ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యమన్నారు. పారదర్శకంగా అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ పారదర్శకంగా అర్హులైన వారికే అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ టౌన్ షిప్‌లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ టౌన్ షిప్‌లో 335 కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న వాటర్ స్కీమ్‌ను రేపు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంఖుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఒంగోలు నగరంలోని అన్నీ డివిజన్ల నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడమైనదని, లబ్ధిదారులందరూ కుటుంబ సమేతంగా పట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. లబ్ధిదారులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమ బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే విఐపిలు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నీ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

## జగన్ ఇసుక దోపిడి కలెక్టర్లకు కనిపించటం లేదా...?

**ఇసుకలో దోచుకున్న డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని జగన్ కుట్రలు**

**టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇసుక రీచుల్లో జరిగిన అక్రమాలపై కేంద్ర ప్రభుత్వ సంస్థ మినిష్టరీ ఆఫ్ ఎన్ రాల్మెంట్, ఫారెస్టు అండ్ క్లైమేట్ ఛేంజ్ వారికి కనిపించిన అక్రమ మైనింగ్ గౌరవ జిల్లా కలెక్టర్లకు కనిపించడంలేదా...? అని ప్రకాశం జిల్లా తెదేపా అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ గారు పత్రికా ప్రకటన ద్వారా ప్రశ్నించారు. ఈ సందర్భంగా నూక సాని మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు నిజమేనని కేంద్ర ప్రభుత్వం పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ (ఎం.ఒ.ఈ.ఎఫ్) హైకోర్టుకు తెలిపింది. ఎన్జీటీ ఆదేశాల మేరకు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) ఎం.ఒ.ఈ.ఎఫ్ అధికారులు రాష్ట్రంలోని వివిద ప్రాంతాల్లో పరిశీలిం చారని, భారీ యంత్రాలతో ఇసుకను అక్రమంగా తవ్వి తరలిస్తున్నట్టు తేల్చారని చెప్పారు. అక్రమ తవ్వకాల ఫోటోలు, నకిలీ బిల్లు పుస్తకాలు, తదితర ఆధారాలను కమిటీ సేకరించింది. దీనిపై సీఎం ఏం సమాధానం చెబుతారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతల కనుసన్నల్లో 500కి పైగా రీచ్‌ల్లో అక్రమంగా ఈసీలు లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నివేదికలో కీలక అంశాలు పరిశీలిస్తే ఇసుక తవ్వకాల్లో పెద్ద ఎత్తున ఉల్లంఘనలు జరుగుతున్నాయి. రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ మదింపు సంస్థ (సియా) నిరుడు ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ఇసుక తవ్వకాలకు కొత్తగా పర్యావరణ అనుమతులు (ఈసీ) జారీ చేయలేదు. అయినా సరే భారీ యంత్రాలతో 24 గంటలూ తవ్వేస్తూ ఒక్కో రీచ్ నుంచి వెయ్యి నుంచి 2 వేల టన్నుల ఇసుక తరలిస్తున్నారు. చేతిరాతతో వేబిల్లులు ఇస్తున్నారు. కంప్యూటరైజ్డ్ బిల్లులు లేవు. సీసీ కెమెరాలు లేవు, రాష్ట్రంలో ఉన్న రీచ్‌ల వివరాలు అడిగితే గనుల శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదు. చేయకపోయినా నవంబరు వరకు జేపీ సంస్థ భారీ యంత్రాలతో ఇసుక తవ్వ కాలు కొనసాగించిందన్నారు.

## పది, ఇంటర్, డీఎస్సీ, టెట్ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలి

**పొరపాట్లకు తావులేకుంటా పకడ్బందీగా చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్, 10వ తరగతి, డీఎస్సి, టెట్ పరీక్షలు సజావుగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేలా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తాడేపల్లిలోని విద్యా శాఖ కార్యాలయం నుంచి ఇంటర్మీడియట్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ సౌరబ్ గౌర్, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌లతో కలిసి వీడియో కన్ఫెరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమావేశమై, 10వ తరగతి, డీఎస్సి, టెట్ పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కన్ఫెరెన్స్‌కు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, ఆర్.ఐ.ఓ సైమన్ విక్టర్, ఆర్.టి.సి ఆర్.ఎం బి. సుధాకర్, వైద్య ఆరోగ్య, విద్యుత్, తపాలా, ఖజానా శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కన్ఫెరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, అధికారులతో సమావేశమై, జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్, 10వ తరగతి, డీఎస్సి, టెట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలకు, మార్చి 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షల నిర్వహణ కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. పరీక్షలు జరిగే రోజు 100 మీటర్లలోపు ఉండే జిరాక్స్ సెంటర్లను బంద్ చేయించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్‌తో పాటు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్రమత్తంగా ఉంటూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాలను సెల్ ఫోన్ ఫ్రీ జోన్ గా ప్రకటించడం జరిగిందని, కావున ఏ సిబ్బంది కూడా సెల్ ఫోన్‌లను ఉపయోగించరాదన్నారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని సంబందిత విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు రవాణా శాఖ అధికారులు అవసరమైన వాహనాల ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని పోలీస్‌శాఖ అధికారులకు సూచించారు. పరీక్షలు జరుగు రోజున ఫ్లైయింగ్ స్క్వాడ్ చురుగ్గా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పరీక్షలు జరుగు సమయంలో మాల్ ప్రాక్టీస్ పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనే విషయాన్ని హాజరగు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్, అధికారులను ఆదేశించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉగ్ర




వెలిగండ్ల,మేజర్‌న్యూస్: మండలంలోని పందువ నాగులవరం పంచాయతీలో వెన్న వెంకటేశ్వర రెడ్డి అలియాస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాటసారులు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని రాబోయే రోజుల్లో ఎండలు తీవ్రంగా ఉంటాయని గ్రహించి చలివేంద్రం ఏర్పాటు చేసిన వెన్న వెంకటేశ్వర రెడ్డిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికుల దాహం తీర్చడం హర్షించదగ్గ విషయమని అని ఆయన తెలిపారు. అనంతరం మండలంలోని పలు కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం క్లస్టర్ కోఆర్డినేటర్ దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్యామల కాశిరెడ్డి, చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, కేసరి రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.